స్థాపితము 1928 రిజిస్టరు నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 281 :: హైదరాబాద్, శనివారము 28 - 10 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

101553

ఉపరాష్ట్రపతి అధ్యక్షతన గవర్నర్లసమావేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 27

ఈనెల 28 న ప్రారంభమయ్యే రాష్ట్రాల గవర్నర్ల వార్షిక సమావేశానికి ఉపరాష్ట్రపతిడా॥ రాధాకృష్ణన్ అధ్యక్షతవహిస్తారు. రాష్ట్రపతిని ప్రధానమంత్రిని కేంద్రమంత్రి మండలిని రాష్ట్రాల గవర్నర్లు కలుసుకొని రాష్ట్ర పరిపాలనా వ్యవహారాలను తత్సంబంధ అంశాలను తెలుపడానికి కేంద్ర ప్రభుత్వ విధానాలనుగూర్చి చర్చించుకోవడానికి ప్రతిఏటా ఇట్టి సమావేశం ఏర్పాటు చేయబడుతున్నది. అనారోగ్య కారణంవల్ల రాష్ట్రపతిఈ సమావేశానికి అధ్యక్షత వహించడంలేదు.

మద్యనిషేధ కేసులలోపోలీసు జోక్యం తొలగింపు

హైదరాబాద్, అక్టోబర్ 27

మద్యనిషేధ నేరాలకు సంబంధించిన కేసులుపట్టుకొనుట మొదలైన విధుల నిర్వహణలో పోలీసు అధికారులు జోక్యం పెట్టుకోరాదని ఎవరైనా తప్పుతాగి బహిరంగ స్థలంలో అసభ్యముగా వ్యవహరించినప్పుడు మాత్రమే వీరు కలుగచేసుకోవాలని రాష్ట్ర అంతరంగిక వ్యవహారాలశాఖ పోలీసు ఐ. జి. ద్వారా ఆంధ్ర ప్రాంతములోని పోలీసు సూపరింటెండెంట్లందరికి ఉత్తర్వులు జారీచేసింది.

కమ్యూనిస్టులఅధికారంలోకిరానివ్వకుండాచేయడమేమాలక్ష్యం

లఘు పరిశ్రమల మంత్రిపై ఆరోపణలెందుకు విచారింపబడవు?

ఆంధ్రచేనేత వ్యవహారాల విచారణకై ప్రభుత్వాధికారాన్ని ప్రశ్నిస్తూ ఆంధ్ర చేనేత కాంగ్రెసు కార్యవర్గం తీర్మానం

హైద్రాబాదు, అక్టో 27

విజయవాడలోని ఆంధ్రచేనేత సహకార సంఘానికి చెందిన వ్యవహారాల్ని విచారింప జేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికిగల యాజమాన్యాన్ని ప్రశ్నిస్తూ ఆంధ్ర చేనేత కాంగ్రెసు కార్యవర్గం లఘు పరిశ్రమల మంత్రిమీది ఆరోపణలను ఎందుకు విచారింపజేయ లేదని కూడా ప్రశ్నించింది.

విజయవాడలోని ఆంధ్రచేనేత సహకార సంఘానికి 10 లక్షల రూపాయలు తక్షణం వడ్డీలేని స్వల్పకాలిక ఋణంగా ప్రభుత్వం మంజూరుచేయాలనీ దానితో మిగులుపడిఉన్న చేనేత వస్త్రాన్ని ఆంధ్రలోని 700 ప్రాథమిక సంఘాల నుండి కొనేవీలుంటుందనీ కార్యవర్గం కోరింది.

శ్రీ డి. రమాకాంతరావు (ఎం.ఎల్.సి) సమావేశానికి అధ్యక్షత వహించారు.

గత సోమ మంగళవారాల్లోఆంధ్ర చేనేత కాంగ్రెసు కార్యవర్గం సమావేశమై లఘు పరిశ్రమల మంత్రిపై చేయబడినఆరోపణలమాధ్యపరచడం జరిగినట్లు తీర్మానంలో పేర్కొన్నది. ఆంధ్రచేనేత సహకార సంఘం నిధుల వినియోగంపైగాని నిర్వహణ విషయంపైగాని ప్రభుత్వమైనా సహకార సంఘాల రిజిస్ట్రారైనా యిదివరకెన్నడూ పొరబాట్లు చూపించినట్లు లేదనీ ఏదో దురభిప్రాయంతో లఘు పరిశ్రమలమంత్రి కొంత పట్టుబట్టినట్లు ఈ సంఘటనవల్ల తెలుస్తున్నదనీ కాగా ఆయన నుండి చేనేత విభాగాన్ని ముఖ్యమంత్రి స్వాధీనం చేసుకోవాలనీ ఆంధ్రచేనేత కాంగ్రెసు తీర్మానంలో పేర్కొన్నది. ప్రభుత్వచర్యపై ఆంధ్ర చేనేత కార్మికులు చాలశ్రద్ధగా పరిస్థితుల్ని పరిశీలిస్తున్నారనీ ఏదైనా అన్యాయం జరిగితే చూస్తూ మిన్నకుండరనీ ఆ తీర్మానంలో హెచ్చరించబడింది.

రాష్ట్రానికి కేటాయించబడిన కదుళ్ళను పంపిణీ చేసేది ప్రభుత్వం స్పష్టపరిచి దరఖాస్తుదారుల సమావేశం ఏర్పరచి ప్రభుత్వ సహాయం తదితర వివరాలు తెలుపాలని కూడా కోరబడింది. తక్షణ ఫలితాలకై అధికార అనధికార ముఖ్యులతో ఒక కమిటీ ఏర్పాటుకావాలనీ సెక్రటేరియట్‌లో ఒక ప్రత్యేక విభాగం ఏర్పాటుకావాలనీ సూచించబడింది.

రాజమండ్రిలో సహకార బిల్లు స్థాపనకు సంపూర్ణ సహకారం ఇవ్వబడాలనికూడా ఆంధ్రచేనేతకాంగ్రెసు కార్యవర్గం కోరింది.

అర్టు నిల్కు, రంగులు, రసాయనాల పంపిణీలో ప్రభుత్వ ప్రస్తుత విభానాన్ని నిరసిస్తూ దరఖాస్తులు పరిశీలించి కేటాయింపులు మంజూరు చేసేందుకు కమిటీ ఏర్పాటు అవసరమని సూచించబడింది.

గత మూడు మాసాలుగా చేనేత వస్త్ర వ్యాపారం మందగించినందున వస్త్రం మిగిలిపోయి ఉందనీ ప్రాథమిక సంఘాలవద్దనే కాక మాస్టర్ వీవర్లవద్ద కూడా ఇదే పరిస్థితి ఉందనీ నిరుద్యోగులైన చేనేత కార్మికుల్ని ప్రభుత్వం ఆదుకోవాలనీ కూడా ఆంధ్ర చేనేత కాంగ్రెసు కార్యవర్గం అభ్యర్థించింది. తామప్రాంతాల చేనేత కార్మికుల కష్టాలు తొలగించేందుకు ఉమ్మడి నేత కేంద్రాల్ని ప్రభుత్వం ప్రారంభించాలని కూడా సూచించబడింది.

చేనేత సహకార సంఘాలకు సహాయపడేందుకు కేంద్ర ఆర్థిక సహకార బ్యాంకు ఏర్పాటు చేయబడాలనీ మద్రాసురాష్ట్రంలోవలె మాస్టర్ వీవర్లకు రాష్ట్రచేనేత ఆర్థిక కార్పొరేషన్ సహాయ కల్పన ప్రారంభించాలనీ తీర్మానంలో కోరబడింది.

రిజేటు మొత్తాల్ని ప్రాథమిక సంఘాలకు విడుదలచేసి రిజర్వు బ్యాంకు ఋణాల అకౌంట్లను నగదు వరవతి అకౌంట్లుగా పరిగణించేందుకు కేంద్ర బ్యాంకులకు ఆదేశాలివ్వాలనీ కూడా కోరబడింది.

రిజర్వు బ్యాంకుకు రాష్ట్ర ప్రభుత్వము గ్యారంటీ బాండ్లను వెంటనే అందజేసి గత ఏప్రిల్‌లోనే 100లక్షల వరకు ఇవ్వబడే ఋణాలకు గ్యారంటీగా నిలువదలిచిన రాష్ట్ర ప్రభుత్వం తను ఇప్పుడేర్పడిన ఆర్థిక ప్రతిష్టంభనను తొలగించాలని తీర్మానంలో అభ్యర్థించబడింది. సెన్సు స్కీం క్రింద త్రిప్టువిధి పథకాన్ని ప్రారంభించనందుకు అసంతృప్తి తెలుపబడింది.

(ఎ. ఎన్. ఎస్)

ప్రభుత్వాధికార్ల విపరీతపు ఖర్చులకు అడ్డంకి

న్యూఢిల్లీ, అక్టోబర్ 27

అనేకులు సీనియర్ ప్రభుత్వాధికార్లు తమ ప్రావిడెంటు ఫండ్లలో నుంచి డబ్బుతీసి వికటితంగా డబ్బు ఖర్చుచేసే విషయానికిఅడ్డంకితెచ్చిపెట్టడంజరిగింది. వీళ్ళల్లో యీ అలవాటు లేకుండాచెయ్యాలని సంకల్పం. ఏ సీనియరు అధికారిఅయినానసరే (ఐ. సి. యస్. లో సభ్యుడైనానసరే) మూడు నెలల జీతానికన్నా పెద్ద మొత్తం తీయాలంటే అదే మొత్తాన్ని మూడేండ్లలోగా తిరిగి యిచ్చివేస్తామని ఒప్పందం యియ్యాలి. వీళ్ళు తిరిగైనా తరవాతడబ్బుతోసంబంధాలా అవసరపడతారనీ, ఆకాలంలో కష్టం లేకుండాచేసేందుకు యిప్పుడు డబ్బు నిలవచెయ్యాలని యీపద్ధతి ప్రవేశపెట్టబడింది. అంతేకాకుండా వీళ్ళువిపరీతంగా డబ్బుఖర్చు చేయడంవల్ల ధరలు పెరుగుతున్నాయనీ. దాన్ని అరికట్టాలనీకూడా ఒకఉద్దేశం.

(నెహెన్)

కేరళలో ప్రత్యేకమైన క్లిష్టస్థితికలదని శ్రీపిళ్లై

కాంగ్రెసు పి.ఎస్.పి. పొత్తు కొనసాగగలదని కేరళ ముఖ్యమంత్రి వివరణ

హైద్రాబాద్, అక్టోబర్ 27

కేరళలో కాంగ్రెస్ పి. ఎస్. పి. పొత్తును భగ్నపరచవలసిన పరిస్థితులు ఇంకా ఏర్పడలేదని కేరళ రాష్ట్రపు పి. ఎస్. పి. ముఖ్యమంత్రి శ్రీ పట్టంతాను పిళ్లై ఇక్కడ తెలిపారు,

రేపు ఇక్కడ ప్రారంభం కానున్న దక్షిణరాష్ట్రాల విద్యామంత్రుల సమావేశంలో పాల్గొనడానికి వీరు ఇక్కడికి వచ్చారు.

కేరళలో ఏ పరిస్థితుల్లో కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని రద్దు చేయవలసి వచ్చిందో, ఆ తర్వాత జరిగిన కాంగ్రెస్ పి. ఎస్. పి. సమష్టికృషి ఎన్నికల ఫలితాలు నూతనప్రభుత్వ నిర్మాణం గత 20 మాసాలనుండి సాఫీగా పరిపాలన నడుస్తూఉండటం అందరికీ ఎరుకఉన్నసంగతేనని శ్రీపిళ్లై అన్నారు. కేరళలో ప్రత్యేకమైన క్లిష్టపరిస్థితి ఉన్నదని తాము ఆ రాష్ట్రానికి సేవ చేయదలుస్తున్నామని కమ్యూనిస్టులను అధికారం లోనికిరానివ్వకుండా చేయడమే తమ లక్ష్యమని వీరు తెలిపారు' వచ్చేఎన్నికల సందర్భంగా కేరళలో పార్లమెంటరీ నియోజక వర్గాలను కాంగ్రెస్ పి. ఎస్. పి. పోటీ చేయడానికి వంచుకోవడంగూర్చి కాంగ్రెస్ 14 స్థానాలకు మిగతా నాల్గుస్థానాలకు తమ పార్టీ పోటీ చేయగలదన్నారు.

నానావతి అపీలుపై సుప్రీంకోర్టు తీర్పు వాయిదా

న్యూఢిల్లీ, అక్టోబర్ 27

బొంబాయి వ్యాపారస్తుడు ప్రేంభగవాన్‌దాస్ అహూజాను హత్య చేసిన నేరానికి జన్మఖైదు శిక్షవిధిస్తూ బొంబాయి హైకోర్టు ఇచ్చిన తీర్పుపై కమాండర్ కె. ఎం. నానావతి పెట్టుకున్న దరఖాస్తును గురించిన తీర్పును నేడు సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

అపీలుపై ఆర్గ్యుమెంట్లు నేడు ముగిశాయి. ఈ వాదనలు 10 రోజులు సాగాయి. జస్టిస్ ఎస్. కె. దాస్, జస్టిస్ సుబ్బారావు, జస్టిస్ రఘువర దయాళ్‌లతోకూడిన డివిజన్ బెంచి అపీలు వాదనలను విన్నది. నానావతి తరపున వాదించిన శ్రీ జి. ఎస్. ఫాటకును, మహారాష్ట్ర ప్రభుత్వము తరపున వాదించిన అటార్నీ జనరల్ శ్రీ సెతల్వాడ్‌ను డివిజన్ బెంచి అధ్యక్షుడు జస్టిస్‌దాస్ నేడు అభినందించారు.

అయన తమ తీర్పును తర్వాత ప్రకటిస్తామన్నారు.

నానావతి తరపున వాదించిన న్యాయవాదులు: జి. ఎస్. ఫాటక్, రజనీపట్నీ, బోరస్, ఎ మెహతా, ఎస్. పోస్టర్వర్ధన్, ఎస్.ఆర్. కకీల్, కె. శ్రీచాదాచంద్‌జీ, రసీంద్ర నారాయణ, ఓంకారచంద్ మాథూర్; మహారాష్ట్ర ప్రభుత్వము తరపున వాదించిన న్యాయవాదులు: ఎం. సి. సెతల్వాడ్, సి. ఎం. త్రివేదీ, వి. ఎస్. గునాట్, వి. హెచ్. ధేబర్, జి. కె. అచాద్.

పాము తోకతో ప్రాణ రక్షణ

పాట్నా, అక్టో 27

ఈమధ్య బిహార్ లోవరదలు వచ్చినప్పుడు మర్రిచెట్టుకుచుట్టుకొని వ్రేలాడే పాము తోకను పట్టుకొని ఒకవ్యక్తి ప్రాణాన్ని కాపాడుకున్నాడు. ఈ గాథ నమ్మశక్యం కానిదైనా నిజం.

నాడియామా గ్రామనివాసి జుగుల్ ముసాహర్ తమ గ్రామంలోనికి ముంచెత్తుకొని వచ్చిన వరదలలో కొట్టుకొని పోసాగాడు. వెల్లువలో పూచిక పుల్లలాగా మర్రిచెట్టు మండకు వ్రేలాడుతూ ఏదోకనిపించగా అది అతని చేతికి అందింది. దాన్ని పట్టుకొని చెట్టుమీదికి ఎక్కాడు.

ఈగ్రామానికి వచ్చిన వరదల వలన మొత్తం 83 మంది చనిపోయారు.

అంధ్ర చేనేత సహకార సంఘ వ్యవహారాలు

విచారణపై కోర్టు స్టే ఆర్డర్

హైద్రాబాదు, అక్టో 27

నేడు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో జస్టిస్ శేషాచలపతి రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రహ్యాండ్‌లూం వీవర్స్‌కు కో ఆపరేటివ్ సొసైటి విజయవాడ వ్యవహారాల విచారించడానికయి ప్రభుత్వము ఈమధ్యచేసిన ఉత్తర్వుపై పెట్టుకోబడిన రిట్ దరఖాస్తు విచారణకు తీసుకున్నారు.

ఈ పిటిషన్ విచారణ వరకు సొసైటి వ్యవహారాల దర్యాప్తును ఆపవలసినదిగా స్టేఆర్డర్ జారీచేశారు.

కాంగ్రెస్ అభ్యర్థుల బలపరచండి

ఐ. ఎన్. టి. యు. సి. అపీల్

బొంబాయి, అక్టోబర్ 27

ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల బలపరచవలసినదిగా తనఅనుబంధ కార్మిక సంఘాలను సాధారణ ప్రజానీకాన్ని కోరించి.

జూలిపూడిలో పోలీసుకాల్పులు

ఇద్దరిమృతి ముగ్గురికి తీవ్రగాయాలు

ఏలూరు, అక్టోబరు 27

పశ్చిమ గోదావరి జిల్లాలోని జూలిపూడి గ్రామంలో గత రాత్రి ఉద్రిక్త ప్రజా సమూహంపై పోలీసు కాల్పులు జరుపగా ఇద్దరు చనిపోయారు. ముగ్గురు తీవ్రంగా గాయపడినారు.

గాయపడినవారు జిల్లా హెడ్ క్వార్టర్స్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం చేర్చబడినారు. ఇద్దరు పోలీస్ కానిస్టేబుల్‌లకుగూడా ఇటుకపెళ్లలు తగిలి గాయాలు అయినవి.

జూలిపూడి గ్రామంలో గత అర్ధరాత్రి ఇరు వర్గాలకు ఘర్షణ జరిగిందని ఇది భూమి వివాద సందర్భంగా జరిగిన కొట్లాటని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు అందిన సమాచారం. కొవ్వాళ్ళనుండి ఈ గ్రామంలో ఉద్రిక్తతలు పెరుగుతున్నందున పోలీసు సిబ్బందిగూడా ఉంచబడింది.

తొలివార్తలు ఒకగ్రూపు ఆ గ్రామ పంచాయతీ అధ్యక్షుని ఇంటిపై దాడి చేసిందని దీనిపై పోలీసులు అక్కడికి చేరగా వారిపై ఆ గ్రూపు తిరుగబడి వారని తెలుపుతున్నాయి. పోలీసులపై ఇటుకలు బల్లెములతో ప్రజ తిరుగబడ్డారట. పరిస్థితులు అదుపుమీరిపోతుండటంవల్ల వాల్గు రౌండ్లు కాల్చారు పోలీసులు. వెంటనే ఇద్దరు చచ్చిపోయారు. ముగ్గురు తీవ్రంగా గాయపడినారు. సబ్‌డివిజనల్ మెజిస్ట్రేటు, డివైఎస్.పి. గతరాత్రి ఈగ్రామాన్ని దర్శించారు.

సరూర్ నగర్ సబిన్స్‌పెక్టరు అరెస్టు

ఫీలు ఖానాలో లంచం తీసుకుండగా

హైద్రాబాదు, అక్టో 27

ఒక లారీ ట్రాన్స్‌పోర్టు సర్వీసు కంపెనీ నుండి నిన్న సాయంత్రం ఫీల్‌ఖానాలో రు. 60 లు లంచం పుచ్చుకుంటుండగా సరూర్ నగర్ సబిన్స్‌పెక్టర్‌ను అవినీతి నిరోధక శాఖవారు అరెస్టుచేశారు.

ఈ సబిన్స్‌పెక్టర్ ఆ కంపెనీవారి శకటాలు సరిగాలేవంటూ ఇబ్బంది పెడుతున్నాడనీ దానిపై లంచం ఆశచూపబడిందనీ సబిన్స్‌పెక్టర్ వ్యవహారం తెలిసిన అవినీతి నిరోధక శాఖవారు కరెన్సీ నోట్లపై మార్కులుంచి యిప్పించి అవి తీసుకుంటుండగా సబిన్స్‌పెక్టరును అరెస్టు చేశారనీ తెలుస్తున్నది (ఎ. ఎన్. ఎస్.)

సిమ్లా, అక్టో 27

పశ్చిమ టిబెట్‌లోనివసించే వేలాది టిబెట్ ప్రజలు ఆహారధాన్యాలకొరత ఆర్థిక పరిస్థితుల క్షీణత వలన భారతదేశానికి వలస రాదలుస్తున్నారు. వీరు అంతా భారతదేశంలో అడుగిడడానికి సమయం కొరకు వేచిఉన్నారని తెలుస్తున్నది.

వర్షం వలన నగరంలో అకస్మాత్ వరదలు

హైద్రాబాద్, అక్టో 27

నేటి సాయంత్రం హైద్రాబాద్ నగరంలో కురిసిన వర్షంవలన పల్లపు ప్రాంతాలు జలమయమైనాయి. బేగంపేటవద్దగల యూసుఫ్ గూడా చెరువు నిండిపోయింది. గ్రీన్‌లాండ్స్ సమీపంలో నివసించే ఒక కుటుంబము ఇంటిపైకిఎక్కి వరదనీటిమధ్య బయటపడింది. వరదనీటి వలన ఈప్రాంతంలో దాదాపు రు. 80 వేల నష్టంకలిగిఉండవచ్చును.

ప్రధాని నెహ్రూకు ఏనుగుపిల్ల బహూకృతి

న్యూఢిల్లీ, అక్టో 27

ఈ మధ్య డెహ్రాడూన్ ప్రాంతములో పట్టుకోబడిన ఆరునెలల ఏనుగు పిల్ల యు. పి. హోం మంత్రి అల్లు రాయ్ శాస్త్రిచే ప్రధాని నెహ్రూకు బహూకరింపబడింది. ఈ ఏనుగుకు ఊర్వశిఅని శ్రీమతి విజయలక్ష్మి పండిత్ పేరుపెట్టింది. ఇది ఢిల్లీ జంతు ప్రదర్శన శాలలో ఉంచబడుతుంది.

శ్రీఆకురాతి చలమయ్య

టాగూర్ అవార్డు లభ్యం

న్యూఢిల్లీ, అక్టోబర్ 27

వర్తమాన సంవత్సరానికి ప్రత్యేక టాగూరు శతాబ్ది అవార్డు బహూకరణకు సాహిత్యఅకాడమి సెలక్షన్ కమిటీ నాల్గుపేర్లు ప్రకటించింది.

ఆ నలుగురు ప్రఖ్యాత కుమారీ ముఖర్జీ పులిన విహారీ సేన్ డాక్టర్ హజారీ ప్రసాద్ ఆకురాతిచలమయ్య- ఈ అవార్డు రు 10 వేల నగదు బహుమతితో కూడుకొని ఉంటుంది. ఈ మొత్తం నలుగురికీ పంచబడుతుంది.

సైకిళ్ళపై భారతదేశ యాత్ర

హైదరాబాద్, అక్టోబర్ 27

బెంగాల్ యువకులు దిలీప్‌కుమార్ ముఖర్జీ నానీ గోపాల్‌దత్త భారతదేశాన్ని సైకిళ్ళపై పర్యటిస్తూ ఇక్కడికివచ్చారు. 1960 డిసెంబర్ 4వ తేదీన పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్ నుండి బయలుదేరి ఇప్పటివరకు 8వేల మైళ్ళు తిరిగి ఇక్కడికివచ్చారు. ఇంకా మైసూర్ కేరళ ఒరిస్సా మధ్య ప్రదేశ్‌ల పర్యటిస్తారు. ఢిల్లీకి వెళ్ళినప్పుడు రాష్ట్రపతి రెండు కొత్త సైకిళ్ళ బహూకరించారు.

వరంగల్ జిల్లాలో నెలకు 3 హత్యలు!

శాంతిభద్రతల పరిస్థితి సరిగాలేదని గవర్నరుకు విలేఖరుల నివేదన కూడా!

(మాప్రత్యేక విలేఖరి)

వరంగల్, అక్టోబరు 27

వరంగల్లు జిల్లాలో ఈసంవత్సరం జనవరి మాసం నుండి ఇంతవరకు 29 హత్యలు చేయబడినవని జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ చంద్రశేఖరమ్ తెలియజేశారు.

అనగా ఈ పదిమాసములలో మాసమునకు మూడు హత్యలచొప్పున జరిగినవన్నమాట. నేరాలసంఖ్య దరిదాపు మూడు వందలకుపైగా వుంటుందని ఈనేరాలలో కొన్నిటికి ఇంతవరకు పోలీసులకు ఆచూకీ దొరకలేదనీ కూడాతెలుపబడుతున్నది.

ఈవిషయంలో గత నెలలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ సచార్ వరంగల్లును సందర్శించినప్పుడు స్థానిక పత్రికావిలేఖరులు నగరంలోని జిల్లాలోను శాంతిభద్రతల పరిస్థితి సరిగా లేదని గవర్నరుకు నివేదించినారు కూడా. ఇంతవరకుకూడా నేరాలతగ్గుదల కనిపించడంలేదు.

సింహాలబోనులో నగర మేయరు జూదం

పురపాలక సంఘసమావేశంకన్న సుఖంగానే ఉందని ఛలోక్తి

బాన్, అక్టోబరు 27

దక్షిణ జర్మనీలోని స్టారన్‌బెర్గు నగరములో యీమధ్యనే ఒకసర్కస్ వచ్చింది. ఆసర్కస్ మేనేజరు నగరపు మేయరుని సింహాల బోనులోనికి వచ్చి తనతో జూదమాడి నెగ్గమని సవాలు చేశాడు. గుండెధైర్యంగల ఆమేయరు జంకు గొంకు లేకుండా నాలుగు సింహాలున్న ఆబోనులో ప్రవేశించి జూదములో సర్కస్ మేనేజరుని ఓడించాడు. విస్తుపోయి భయభ్రాంతులై చూస్తున్న పురపాలక సభ్యులు జూదం ఎలా ఉందని ప్రశ్నించారు. "పురపాలక సంఘ సమావేశముకన్న సుఖముగానే ఉంది. సింహాల మధ్య నే అంతకన్న సురక్షితముగా కనపడిందన్నాడతడు ఛలోక్తిగా. (ఇంట్రా)

వొరోషిలోవ్ క్షమాపణ వేడికోలు

మాస్కో, అక్టో 27

సోవియటు కమ్యూనిస్టుపార్టీ మహాసభలో నేడు తాను వ్యతిరేక గ్రూపుతో సహకరించానని వ్రాత మూలకముగా వొరోషిలోవ్ క్షమాపణను చెప్పుకున్నాడు.

ప్రపంచదేశాల విజ్ఞప్తికి రష్యా నిరాకరణ

జర్మనీసమస్యవల్ల అణ్వాస్త్రపరీక్షలు తిరిగి తాను ప్రారంభించాల్సి వచ్చిందట

మాస్కో, అక్టో 27

ప్రస్తుతం రష్యా సాగిస్తున్న అణ్వస్త్ర పాటవపరీక్షల్ని నిలిపివేయాల్సిందిగా పలుదేశాల అధిపతులు అందజేసిన విజ్ఞప్తులను రష్యాప్రధాని నికిటా కృశ్చేవ్ నిరాకరించాడు.

గతరాత్రి మాస్కో నుండి టెలివిజన్ వార్తాప్రసారంలో యీవిషయం ప్రకటించబడింది. కృశ్చేవ్ ఆయా దేశాధిపతుల విజ్ఞప్తులకు తిరిగి పంపిన జవాబులేఖ ఈ సందర్భంగా ప్రసారమైంది.

ఘానా అధ్యక్షుడు డా॥ క్వమేను క్రిస్మా ఇపాన్ ప్రధాని హయాటో ఇకెడా, ఇథోపియారాజు హెయిలీ సెలాసీ, బ్రిటిష్ పార్లమెంటు లోని కార్మికపక్ష సభ్యులబృందం, బ్రిటిష్ పాసిఫిస్ట్ జాన్ కావిన్స్, అమెరికా సైంటిస్టువినస్ పాలింగ్ లు రష్యా ప్రధాని కృశ్చేవ్‌కు విజ్ఞప్తి లేఖలు పంపగా ఆవిజ్ఞప్తిని నిరాకరిస్తూ కృశ్చేవ్ తిరుగుజవాబులు పంపాడు.

జర్మన్ శాంతిసంధిపై సంతకాలు చేయడానికి పాశ్చాత్య రాజ్యాలు అంగీకరించక తాత్సారం చేస్తున్నందునా, తూర్పుజర్మనీతో రష్యాప్రత్యేకంగా సంధిచేసుకుంటే జాగ్రత్త అని రష్యాకు పాశ్చాత్యరాజ్యాలు హెచ్చరికలుచేస్తున్నందునా తాముఅణ్వస్త్ర పాటవప్రయోగాలు తిరిగి ప్రారంభించాల్సివచ్చిందని కృశ్చేవ్ యీ జవాబు లేఖలో వ్రాశాడు.

సాధారణ, సంపూర్ణ నిరాయుధీకరణకు సంబంధించిన ఒక ఒప్పందం ఆధారంగామాత్రం రష్యాతనప్రయోగాలువిరమిస్తుందని కృశ్చేవ్ తెలిపాడు

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి

ప్రచురణములు.

1. నన్నయ పదప్రయోగ సూచి

ప్రధాన సంపాదకులు, శ్రీ అబ్బూరి రామకృష్ణరావు, సుమారు 10,000 పదాలతోను, ఒక లక్ష ప్రయోగాలతోను కూడిన యీ సూచి, తెలుగు భాషలోనేగాక, దేశభాష లన్నిటిలో మొట్టమొదటిది.

వెల. రు. 40/-

2. పదబంధ పారిజాతము (రెండు సంపుటములలో)

ప్రధాన సంపాదకులు, శ్రీ నార్ల వెంకటేశ్వరరావు. నుడికారాలని, పలుకుబడులని, జాతీయాలని, వ్యవహరించే పదబంధములన్నిటిని అకారాదిగా కూర్చి, అర్థవివరణతో, వీలయినచోట్ల ప్రయోగాలతోను ప్రచురించిన నిఘంటు. వెల. సంపుటము ఒకటికి రు. 10/-

3. తెలుగు సామెతలు

ప్రధాన సంపాదకులు, శ్రీ విశ్వనాథ సత్యనారాయణ, దాదాపు పదివేలు తెలుగు సామెతలు అకారాదిగా సంతరించిన కూర్పు. సామెతల పుట్టుపూర్వోత్తరముల గూర్చిన 40 పుటల ఉపోద్ఘాతముతో కూడినది.

వెల. రు. 10/-

నోట్:- ప్రాప్తిస్థానము: అకాడమి ఆఫీసు, తిలక్‌రోడ్డు, హైద్రాబాద్.

చిన్న తరహా నీటి వనరుల కల్పన పథకాలు

ఉత్తరప్రాంతీయ సమావేశం సిఫార్సులు

న్యూఢిల్లీ, అక్టో 27

చిన్నతరహా నీటివనరుల కల్పనపథకాలకు సంబంధించిన సాంకేతిక విషయాలను ఏక పద్ధతిలో సమన్వయపరచడానికి అన్ని రాష్ట్రాలలోనూ ప్రత్యేక ఇంజినీరింగు విభాగాలను ఏర్పాటు చేయాలని చిన్నతరహా నీటి వనరుల తాలూకు ఉత్తర ప్రాంతీయ సమావేశం సిఫార్సు చేసింది. నిన్న ప్రారంభమైన ఈ సమావేశం యీవాళ ముగిసింది. చిన్నతరహా నీటి వనరుల కల్పన పథకాలప్లానింగు, అమలులో యితోధిక సమన్వయాన్ని, సాంకేతిక సామర్థ్యాన్ని పెంపొందించడానికి యిది తోడ్పడగలదని ఈసమావేశం అభిప్రాయపడింది. ఈ పథకాల విషయంలో అంచనాలను మంజూరు చేయడం, ఒప్పందాలు కుదుర్చుకోడం, రైతులకు ఆర్థిక సహాయం చేయడంలో ఆలస్యాలు తొలగించాలని కూడా ఈ సమావేశం సిఫార్సుచేసింది.

రాష్ట్రాలలో ఉత్పత్తిఅయ్యే విద్యుచ్ఛక్తిలో కొంత శాతం వ్యవసాయానికి వుపయోగించే పంపులకు కేటాయించాలనీ, యిందుకోసం గ్రామప్రాంతాలలో విద్యుచ్ఛక్తి సరఫరా ఏర్పాటు జరగాలని కూడా సిఫార్సు చేశారు.

చిన్నతరహా నీటివనరుల కల్పన వ్యయం పెరుగుదల విషయాన్ని గుర్తించి నమూనాల తయారీ మొదలైన విషయాలలో పరిశోధనలు కొనసాగించాలని, నీటిపంపిణీ సక్రమంగా జరగాలనీ, చెరువులు, ఆనకట్టల సంరక్షణ పంచాయితీలకు సహకార సంఘాలకు అప్పగించాలనీ, వ్యవసాయానికి కేటాయించిన మొత్తంలో ఆదా అయిన మొత్తం చిన్నతరహా నీటి వనరుల కార్యక్రమానికి మళ్ళింపచేయాలని సిఫార్సుచేశారు. కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు

హైద్రాబాద్, అక్టో 27

1955-56 లో చేపట్టబడిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద 20.00 లక్షల ఎకరాల భూమికి నేదవ్వు నీరు లభిస్తుంది. ఈ ప్రాజెక్టు కుడి కాలువ 185మైళ్ల వరకు ఈప్రణాళికాకాలంలో పూర్తిఅవుతుంది. ఎడమకాలువ 108వ మైలువరకు అనగా ఎర్రకాలువదాకా త్రవ్వబడుతుంది. దీనిక్రింద 14.00 లక్షల ఎకరాలు నేద్యంకావాలి.

1965 వరకు ఈ ప్రాజెక్టు పనిలో చాలాభాగం పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం. రెండవ ప్రణాళిక అంతంవరకు రు. 8917 లక్షలు ఈప్రాజెక్టుపై ఖర్చుచేయబడినది.

హామర్షెల్డ్ మృతిపై విచారణకు కమీషన్ ఏర్పాటు

పది రాజ్యాల తీర్మానానికి ఐక్యరాజ్య సమితి ఏకగ్రీవ మోదం

న్యూయార్క్, అక్టో 27

ఐక్యరాజ్య సమితి మాజీ ఉన్నత కార్యదర్శి హామర్షెల్డ్ మృతికి కారణమైన పరిస్థితుల్ని గురించి విచారించేందుకు 6గురు సభ్యులుగల సంఘాన్ని నియమించాలని గతరాత్రి ఐక్యరాజ్య సమితి తీర్మానించింది.

భారతదేశంతోపాటు పదిరాజ్యాల వారు ప్రతిపాదించిన ఈ తీర్మానానికి 97 ఓట్లు వచ్చాయి. వ్యతిరేకముగా ఎవ్వరూ ఓటు చేయలేదు. నాలుగు రాజ్యాలు మాత్రం ఓటింగ్‌లో పాల్గొనలేదు.

సాటర్న్ రాకెటు ప్రయోగం

కేప్ కానవరాల్, అక్టో 27

పదమూడు లక్షల పౌండ్ల తోడక శక్తిగల సాటర్న్ రాకెటును యునైటెడ్ స్టేట్సు నేడు ప్రయోగించింది. ఇది ప్రపంచంలోకెల్లా ఇప్పటివరకు ప్రయోగించబడిన అతిశక్తిమంతమైన రాకెటు.

ఇంతవరకుసోవియటుయూనియన్ ప్రయోగించిన రాకెటుశక్తి 8 లక్షల పౌనులు మాత్రమే.

రాష్ట్రపోలీస్‌కమిషన్ల సిఫార్సులు

సమన్వయ పరచు విషయమై కేంద్ర పరిశీలన

మౌంట్ అబు, అక్టోబరు 27

వివిధ రాష్ట్రప్రభుత్వాలుపర్పాటు చేసిన పోలీస్ కమిషన్‌లు చేసిన సిఫార్సులను సమన్వయ పరచు విషయమై ప్రస్తుతం భారతప్రభుత్వం పరిశీలించుచున్నదని కేంద్ర దేశీయాంగ మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి నేడిచట అన్నారు.

ఇండియన్ పోలీస్ సర్వీస్ ప్రొబేషనర్లు సమర్పించిన వందనాన్ని స్వీకరించినతర్వాత ఉత్తములైనవారికి ట్రాఫీలను బహూకరించిన విదవ వారి నుద్దేశించి మాట్లాడుతు లాల్ బహద్దుర్ శాస్త్రి దేశమంతటా ఒకే విధమయిన పోలీసు విధానాన్ని అమలు పరచుట మంచిదని అభిప్రాయ పడ్డారు.

వివిధ రాష్ట్రాలలో పోలీసు నిర్వహణ యే విధముగా జరుగుచున్నదో పరిశీలన జరుగుచున్నదని, పోలీస్ నిర్వహణలో సంస్కరణలుచేయుట అవసరమని ఆయన చెప్పారు.

స్వాతంత్ర్యానంతరం పోలీస్ ఎన్నో గణనీయమైన పనులు చేసింది. వారు తమ బాధ్యతలను నిర్వహించుటకు తోడ్పడాలని శ్రీ శాస్త్రి కోరారు. దేశంలో శాంతి భద్రతలను నెలకొల్పు బాధ్యత పోలీస్‌పై ఉన్నది. అంతే గాదు, భారత సరిహద్దు లన్నింటినీ వారే రక్షించాల్సిఉంది. ఇది గొప్ప బాధ్యతయే.పోలీస్ ఈబాధ్యతను నిర్వహించుట గర్వకారణమని ఎంచాలి.

అధికార గర్వం వలన బాధ్యతలను మరువ గూడదని ప్రొబేషనర్‌లకు ఆయన హితవు చెప్పారు. స్వతంత్ర భారతదేశంలో పోలీస్ ప్రజాసేవకులు కాని వారికిదొరలుకారు. ఆంగ్లేయుల నాటి సంగతి వేరుఅని ఆయనఅన్నారు

పోలీస్ అధికారులు తమ క్రింది వారిపై మంచి ప్రభావాన్ని కలిగి ఉండాలని అట్టిది కఠిన స్వభావంవలన సాధ్యంకాదని, క్రింది వారితో పాటు శ్రమించి పనిచేస్తూ వారిపట్ల సహకార భావాన్ని కలిగిఉన్నచో తప్పక వారు ప్రభావితులవుతారని మంత్రి తెలిపారు

పోలీసు అధికారులు సదా ప్రజల సమస్యలను అర్థం చేసుకొనుట మంచిదనీ, ముఖ్యంగా గ్రామప్రాంతాలలో యిది బాగా అవసరమని ఆయన సలహా యిచ్చారు.

సోవియట్ మాజీ ప్రధాని మాలెంకోవ్

ఎందరో అమాయకులను హత్యచేయించాడని ఆరోపణ

మాస్కో, అక్టో 27

1937 లో కలిగిన విభేదాల సందర్భంగా మాజీ సోవియట్ ప్రధాని మాలెంకోవ్ అమాయకులనెందరినో అరెస్టు చేయించి హత్యకూడ చేయించాడని కమ్యూనిస్టు పార్టీ ప్రధాన నాయకుడొకడు ఆరోపించాడు.

ఆ సంవత్సరం మాలెంకోవ్ వైలో రష్యా, ఆర్మేనియా, రిపబ్లికులకువెళ్ళి ప్రధాన పార్టీ, ప్రభుత్వం, ట్రేడ్ యూనియన్, యువజన సంస్థల అధికార్లను పదవుల నుండి తప్పించి అరెస్టు చేయించి స్వయంగా ఏమేమో అనందర్భ ప్రశ్నలు వేశాడట, పై రెండు రిపబ్లికులకు మాలెంకోవ్ యే వుద్దేశంతో వెళ్ళాడో యితర చోట్లకు కూడ అట్టి వుద్దేశంతోనే వెళ్ళాడని ఆయన తెలిపాడు.

మాజీ రష్యా ఉపప్రధాని లాజార్ కగనోవిచ్, మాజీ విదేశీయాంగ మంత్రి వ్యాచెస్లావ్ మాలటోవ్ కృత్యాలు కూడ క్షమించరానివని, కమక ఈ ముగ్గురినీ పార్టీ నుండి బహిష్కరించాలని ఆయన కోరాడు.

అణుపరిశోధకస్థానానికి 160 లక్షల పౌనుల ఖర్చు

సిడ్నీ, అక్టో 27

ఈసంవత్సరం మొదటి అర్ధ భాగములో అణు పరిశోధకసంస్థ నేర్పాటు చేసేందుకు ఆస్ట్రేలియా ప్రభుత్వం 16,000,000 పౌనులు ఖర్చు పెట్టింది. యీ పరిశోధకసంస్థ యిక్కడికి సమీపంగా ఉండే లూకాస్ హైట్స్‌లో నిర్మించబడుతున్నది. యిక్కడ పరిశోధింపబడే ప్రధాన విషయం హెచ్చు ఉష్ణోగ్రతలో గాలిచే చల్లబరచే రియాక్టరు పద్ధతి. ప్రస్తుతం లూకాస్ హైట్స్‌లో 850 మంది ఉద్యోగాల్లో ఉన్నారు. (సఫెస్)

.....

మాలిక్-నెహ్రూ సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 27

ఫ్రాన్స్‌లోని మాజీ భారత రాయబారి సర్దార్ హెచ్. ఎస్. మాలిక్ ప్రధాని శ్రీ నెహ్రూతో గతరాత్రి సమావేశమై చర్చలు జరిపారు. ఎట్టిహింసా నేరాలు లేకుండానే అకాలీ ఖైదీలు ఇంకా జైళ్ళలో మగ్గుతున్న విషయం ఆయన ప్రధాని శ్రీ నెహ్రూతో పేర్కొనినట్లు తెలుస్తున్నది. శనివారం నాడు ఇక్కడికి రానున్న మాస్టర్ తారాసింగు కూడా నెహ్రూనుకలువగలరు.

ప్లవనం॥ ఆశ్వయుజ బ॥ పంచమి రా 10.4 మృగశిర ప 12.31 రా ప 9.28 మ. 11-10 వరకు (శాలివాహన శకము: 6-8-1883) 28-10-1961 శనివారము

> "వికసిత తృష్ణాలతికకు మకుటిల మగు తపము దాత్రమై నలుకంగా వికృతులఁ బ్రకృతిని బురుషుని నకలంక జ్ఞాన దృష్టి నవలోకించున్."
>
> — భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

28 అక్టోబర్ 1961

శని వారము

అంతర్విశ్వ విద్యాలయ యువజనోత్సవములు

—(o)—

దేశములోని వివిధ ప్రాంతాల యందలి విశ్వవిద్యాలయములలో చదువుచున్న

విద్యార్థులను ఒకచోట సమావేశపరచి ఒకరినొకరు అవగాహన చేసికొనుటకు అంతర్విశ్వవిద్యాలయ యువజనోత్సవాలు ఉపయుక్తమైన వేదికగా ఉద్దేశింపబడినవి. పరస్పర అవగాహన, స్నేహ సంబంధాల అభివృద్ధి దృష్టిలో నుంచుకొని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖవారిచే అంతర్విశ్వ విద్యాలయ యువజనోత్సవములు గడచిన ఆరు సంవత్సరములనుండి యేర్పాటు చేయబడుచున్నవి. క్రిందటిసారి మైసూరులో అంతర్విశ్వ విద్యాలయ యువజనోత్సవాలు జరిగినపుడు విచారకరమైన అల్లరులు, కొట్లాటలు సంభవించినవి. విద్యార్థిలోకమునకు అవమానకరమైన యిట్టి దృశ్యచర్యల వలన గడచిన సంవత్సరము యువజనోత్సవాలు జరుపబడలేదు. తిరిగి ఢిల్లీ నగరములో యీ సంవత్సరము సప్తమ అంతర్విశ్వ విద్యాలయ యువజనోత్సవములు ప్రారంభించబడినవి; ఇది మిక్కిలి సంతోషించవలసిన విషయము. విద్యార్థులు యీ అవకాశమును సద్వినియోగపరచు కొనగలరని విశ్వసించుచున్నాము.

యువజనోత్సవములను ప్రారంభముగావించుచు ప్రధాని శ్రీ జవహర్‌లాల్ చేసిన ఉపన్యాసమును విద్యార్థులు శ్రద్ధగా గమనించి తదను గుణముగ నడచుకొన వలసియున్నది. శ్రీ జవహర్‌లాల్ నెహ్రూకు యువజనులపైగల ప్రగాఢ విశ్వాసము వ్యర్థము కాకుండునట్లుగా చూడవలసిన గురుతరమైన బాధ్యత విద్యార్థులపై కలదని చెప్పవలసియున్నది. విద్యారులు, యువజనులు దేశ సమైక్యత కొరకు, ప్రణాళికా బద్ధమైన ఆర్థిక ప్రగతికొరకు నిర్విరామమైన కృషి జరుపవలసిన సమయము ఆసన్నమైనది. ఈ విషయమును యువజనులు స్పష్టముగాగుర్తించుటకు ప్రయత్నించవలెను. తమ ప్రారంభోపన్యాసములో శ్రీ జవహర్‌లాల్ జాతీయ సమైక్యతా సమావేశము ఆమోదించిన అహింసా సూత్రములను అమలు పరచవలసినదిగా విద్యార్థులను కోరినారు. జాతీయ సమైక్యతను సాధించుటలో యువజనులపాత్ర చాల ప్రధానమైనదని యే చెప్పవలెను. భవిష్యత్తు దేశాభివృద్ధిబాధ్యతలను వహించవలసిన వారు నేటి విద్యార్థులే కనుక జాతీయ సమైక్యతను పటిష్ఠపరచుట చేయుటలో విద్యార్థులు నిర్వహించ వలసిన కర్తవ్యము యేమాత్రమును విస్మరించ వలసినదికాదు. ప్రధాని శ్రీ జవహర్‌లాల్ కోరినట్లు ప్రాచీన అధునిక సంస్కృతుల మేలు కలయిక నేడు ఎంతో అవశ్యకమై యున్నది. గతమును మరచిపోవక మారుచున్న అధునిక పరిస్థితులకు అనుగుణముగా భవిష్యత్తువైపు పురోగమించవలసిన అవసరమును గూర్చి ప్రధాని నొక్కిచెప్పినారు. అలీగఢ్‌లో యిటీవల జరిగిన విషాద సంఘటనలను ప్రస్తావించి శ్రీ నెహ్రూ యిట్టి సంఘటనలను నివారించవలసిన బాధ్యత విద్యార్థులపై కలదని స్పష్టీకరించినారు. విద్యార్థులు యిట్టి విచ్ఛిన్నకర శక్తులను అణచివేయుటకు పూనుకొనక పోయినచో నిజముగానే దేశ భవిష్యత్తు అంధకారమయము కాగలదని భావించవలెను. అనాదినుండియు మన దేశమున విభిన్న మతములు సహజీవనము చేయుచున్నవి. తత్ఫలితముగా ఒక విధమైన మిశ్రమ సంస్కృతి కూడ రూపొందినది. భారతీయ చరిత్రలోని యిట్టి సమైక్యభావములను బోధించుటకు తగినటువంటి చరిత్ర గ్రంథములు వెలువడవలసిన అవసరమునుగూర్చి కూడ ప్రధాని నెహ్రూ ఉద్ఘాటించినారు. ప్రస్తుతము చలామణిలోనున్న చారిత్రక గ్రంథములలోపి భూయిష్టమైన విషయమును ప్రధాని ప్రస్తావించినారు. విద్యార్థులలో జాతీయ భావములను పెంపొందింపగల పాఠ్య గ్రంథము వెలువడవలసిన అవసరము నేడు యెంతోకలదు.

అంతర్విశ్వ విద్యాలయ యువజనోత్సవాల నిర్వహణలో ఈ మారు కొన్ని మార్పులు జరిగినవి. కళా ప్రదర్శనలను కొంత వరకు తగ్గించి విజ్ఞానాత్మకమైన చర్చలకు ప్రాధాన్యత యివ్వబడినది. ఇది ఆహ్వానించ దగిన పరిణామము. జాతీయ ముగ, అంతర్జాతీయముగ మన దేశము నిర్వహించుచున్న పాత్ర ను యువజనులు సమగ్రముగ అర్థము చేసుకొనుటకు ప్రయత్నము జరుగవలెను. ప్రణాళిక రంగమున అద్భుతమైన అభివృద్ధి జరుగుచున్నది; కొన్ని బ్రహ్మాండమైన పరిశ్రమలను నిర్వహించుటకు తగిన సిబ్బంది మన దేశమున లభించుటలేదని తెలియుచున్నది. మన యువజనులు యిట్టి బాధ్యతలను నిర్వహించుటకు సన్నద్ధులు కావలసియున్నది. దేశములో అభివృద్ధి జరుగుటయేలేదని కొన్ని వర్గాలు లేవదీయుచున్న శుష్క నినాదాలు కేవలము అర్థరహితమైనవని నిరూపితమగుచున్నది. అందువలన అట్టి నినాదాలను లెక్కచేయక యువజనులందరును దేశ సమైక్యత, అభ్యుదయము కొరకు నడుము బిగించవలసియున్నది. అంతర్విశ్వవిద్యాలయ యువజనోత్సవాలు దేశ యువజనులలో యిట్టి జాతీయ భావములనుక కర్తవ్యపరాయణత్వమును పెంపొందించుటకు ఉపకరించగలవని ఆశించుచున్నాము.

—

ఆంధ్రయూనివర్సిటీ స్నాతకోత్సవం

విశాఖపట్నం, అక్టోబర్ 27

విశాఖపట్టణంలో ఆంధ్రవిశ్వవిద్యాలయ 35వ స్నాతకోత్సవము డిసెంబరు 9వ తేదీన జరుగుతుంది.

తొలి ముడి ఫిల్ము ఫ్యాక్టరీ

వచ్చే సంవత్సరంలో ఉత్పత్తి ప్రారంభం

ప్రభుత్వరంగంలో మార్గదర్శకముగా ఉండే ప్రాజెక్టులలో ఉదకమండలంలో నెలకొల్పబడుతున్న ముడి ఫిల్ము ఫ్యాక్టరీ మూడవ ప్రణాళిక ప్రారంభంలో ఉత్పత్తిని ప్రారంభిస్తుంది.

ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పని చురుకుగా కొనసాగుతున్నది. ఈ పని పూర్తి అయితే ఫొటోగ్రాఫిక్ వస్తువుల అవసరాలను చాలా భాగము యీ ప్రాజెక్టు మూలముగా తీర్చడానికి సాధ్యమవుతుంది. ప్రస్తుతము మన దేశం రు. 5 కోట్లు విలువచేసే ముడి ఫిల్ము, ఫొటోగ్రాఫిక్ సామగ్రిలు విదేశాలనుండి దిగుమతి చేసుకోంటోంది. ఈ ప్రాజెక్టు మూలముగా యీ ఖర్చులో చాలా భాగము తగ్గి విదేశీ మారక ద్రవ్యం అదా అవుతుంది.

ఫిల్ము వస్తువులు

250 ఎకరాలమేరలో యీఫ్యాక్టరీ దానికి అనుబంధంగా ఉండే కర్మాగారాలకొరకై భవనాల నిర్మాణం పని అప్పుడే మొదలుపెట్టారు. 1962 సంవత్సరాంతానికల్లా యీఫ్యాక్టరీలో సినిమెటోగ్రాఫ్ ఫిల్ము, రోల్ ఫిల్ము, ఫొటోగ్రాఫీలో ఉపయోగించే కాగితం మొదలయిన వాటితో పాటు రకరకాలఫొటోగ్రాఫిక్ సామగ్రిఉత్పత్తి ప్రారంభిస్తారు. మొత్తం రు. 5 కోట్లు విలువచేసే ఇట్టివివిధ వస్తువులు ఉత్పత్తి చేయాలనే లక్ష్యం మూడవ ప్రణాళికలోనేసాధించబడుతుంది. ఈప్రాజెక్టుకు రూ. 4 కోట్లు విదేశీమారక ద్రవ్యము రూపములోనూ, రు. 3 కోట్లు రూపాయద్రవ్యంలోనూ మొత్తం రు. 7 కోట్లు పెట్టుబడి అవసరమవుతుంది. ఇక్కడ ఉత్పత్తి అయ్యేవాటిల్లో అత్యధిక భాగం సినిమెటోగ్రాఫ్ ఫిల్ము. ముందు మామూలు ముడి ఫిల్ము ఉత్పత్తితో పని ప్రారంభిస్తారు. తృతీయ పంచవర్షప్రణాళికఅంతంనాటికల్లా రంగుఫిల్ము ఉత్పత్తికి సంబంధించిన పని కూడా ప్రారంభిస్తారు.

ఎక్స్‌రే ఫిల్ములు

దేశములో వానాటికిగిరాకి పెరుగుతున్న ఎక్స్‌రే ఫిల్ములు కూడా యీ ఫ్యాక్టరీలో తయారు చేస్తారు. మన దేశము తొలక్క మొత్తం అవసరాలు తీరగా విదేశాలకు కూడా ఎగుమతి చేయడానికి చాలినంత ఎక్స్‌రేఫిల్ములు ఉత్పత్తి అవుతాయి. సినిమా, ఫొటో ఫిల్ముల తయారీ చాలా క్లిష్టమైన ప్రక్రియ. ఇటువంటి ఫ్యాక్టరీ పెట్టేటప్పుడు మంచి నాణ్యత గల సరుకును ఉత్పత్తి చేయడానికి అత్యధిక శ్రద్ధ వహించవలసి ఉంటుంది. భారతప్రభుత్వం సుప్రసిద్ధ ఫ్రెంచి సంస్థ మెస్సర్స్ బాబెట్ సహకారముతో యీప్రాజెక్టును నిర్వహిస్తుంది. ఫ్యాక్టరీయొక్క వివిధ భాగాల డిజైన్లుతయారుచేశారు. పరికరాలలోఎక్కువభాగంఫ్రాన్సులో తయారు చేయబడతాయి. కొన్ని ప్రత్యేక పరికరాలు అమెరికా పశ్చిమజర్మనీ, స్విట్జర్లాండు, ఆస్ట్రియా దేశాలనుండి సరఫరా చేసుకుంటారు. ఒక్కొక్క రకం పూర్తియై, పరీక్షించబడిన వెంటనే వాటిని మన దేశానికి ఎగుమతి చేస్తారు. మొదటి దఫా వచ్చే సరుకు 1962 మార్చినాటికల్లా భారత దేశానికి దిగుమతి కాగలదు. ఫ్రెంచి ప్రభుత్వ ఎగుమతుల ఋణ సహాయ పథకం క్రింద లభించే ధన సహాయంతో యీ ఫ్యాక్టరీకి అవసరమయ్యే పరికరాలు తెప్పించుకుంటారు. వాటికి చెల్లింపవలసిన మొత్తం యీఫ్యాక్టరీలో ఉత్పత్తి ప్రారంభమైన తర్వాత అయిదేండ్లలో చెల్లిస్తారు. అందువల్ల దిగుమతి చేసుకున్న పరికరాలకు చెల్లింపవలసి వచ్చే విదేశీ మారక ద్రవ్యము ఫ్యాక్టరీకి అదా అవుతుంది.

భారతీయ సిబ్బంది

ఓం ప్రథమం నుండి కూడా యీ ప్రాజెక్టు భారతీయ సిబ్బందిచే నిర్వహించబడడము యీప్రాజెక్టుయొక్క ప్రత్యేకత. భారత దేశములో అన్ని ప్రాంతాలనుండి అనేక మంది శాస్త్రజ్ఞులను, ఇంజినీర్లను ఉంచుకుని యీ ప్రాజెక్టు నిర్ణయంలో సలహా సహాయాలు అందచేస్తున్న సంస్థ శాలూకు ఫ్యాక్టరీలలో పని చెయ్యడానికి ఫ్రాన్సుకు పంపించారు. వీరిలోచాలామంది ఇంతకు పూర్వమే ఇటువంటి పరిశ్రమలలో పనిచేసి అనుభవం సంపాదించినవారు కావడంచేత యాసాంకేతికజ్ఞులు ఫ్రాన్సులో యీ ఫ్యాక్టరీలో ప్రాతిపదిక ఫిల్మ్ ఉత్పత్తి నుండి అంతిమంగా తయారైనసరుకును పరీక్షించడం వరకు మొత్తం ఫొటోగ్రాఫిక్ వస్తువుల ఉత్పత్తి కార్యక్రమానికి సంబంధించిన పని అంతా క్షుణ్ణంగా తెలుసుకుని రాగలరు.

దేశములోనే అవసరమయిన ముడి సరుకుల ఉత్పత్తి కొరకై యే ఎటు చేశారు. సెల్యులోసు, ప్లాస్టిసైజర్లు సాల్వెంట్లువంటి అనేకవస్తువుల ఉత్పత్తి కొరకై ప్రైవేటు రంగములో కొన్ని సంస్థలకు ప్రభుత్వం ఉత్పత్తిలైసెన్సులు మంజూరు చేసింది. సిల్వర్ నైట్రేట్ వంటి కొన్ని పదార్థాలు యీఫ్యాక్టరీలోనే తయారు చేస్తారు. మొదటి నుంచీ కూడా దిగుమతిచేసుకునే ముడి సరుకుల విలువ తయారైన సరుకుల విలువతో పోలిస్తే అతి స్వల్పంగా మాత్రమే ఉండేటట్లు చూస్తారు. పరిణామక్రమం అంతం అయ్యేసరికి ముడి సరుకులలో నూటికి 99 వంతులు స్వదేశంలోనే తయారౌతాయి. ఇటీవలనే నెలకొల్పబడిన హిందూస్థాన్ ఫొటోఫిల్ము మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్ - అనే సంస్థ యీ ప్రాజెక్టును నిర్వహిస్తోంది.

ఎనిమిదవ రేడియో సంగీత సమ్మేళనం

నవంబర్ 5నుంచి 12 వరకు

న్యూఢిల్లీ, అక్టో 27

ఎనిమిదవ రేడియో సంగీత సమ్మేళనాన్ని ఆకాశవాణి నవంబర్ 5 నుంచి 12 వరకూ జరుపుతుంది.

ఈ ఏడాది సమ్మేళనములో చెప్పుకోదగిన విశేషమేమిటంటే, సమ్మేళనము ఆఖరురోజున అహూతులయిన ప్రేక్షకుల సమక్షములో ఢిల్లీలో కర్నాటక సంగీతకచ్చేరీ మద్రాసులో హిందుస్తానీ సంగీత కచ్చేరీ జరుగుతాయి. మద్రాసు సంగీత కచ్చేరీ జరుగునప్పుడే రిలే చేస్తారు. సాయంత్రము ఏర్పాటు అయ్యే ఢిల్లీ కచ్చేరీని అనాటిరాత్రి 9-30 గంటలకు రిలే చేస్తారు.

దక్షిణాదిన కర్నాటక సంగీత కచ్చేరీలు, ఇదివరకు మద్రాసు, తిరుచిరాపల్లిలలో మాత్రమే జరిగేవి. కాని యీ ఏడాది యీ వారోత్సవములో యీ కచ్చేరీలు మద్రాసు, హైదరాబాదు, బెంగుళూరు, విజయవాడ, తిరుచిరాపల్లిలలో ఆహూతులయిన ప్రేక్షకుల సమక్షములో ఏర్పాటు చేయబడుతాయి. దక్షిణ ప్రాంతములోని అన్ని కేంద్రాలూ యీ కార్యక్రమాలను రిలే చేస్తాయి. ఈ వారోత్సవ సందర్భముగా తొమ్మిది హిందూస్థానీ సంగీత కచ్చేరీలూ ఢిల్లీలో ఆరు కచ్చేరీలూ, బొంబాయి, కలకత్తా, మద్రాసులలో ఒక్కొక్క కచ్చేరీ, 12 కర్నాటక సంగీత కచ్చేరీలూ ఏర్పాటు చేయబడతాయి.

అదౌలాకు షోంబేనుండి మరో సందేశం

ఎలిజబెత్‌విల్, అక్టో 27

కాంగోప్రధాని సిరిల్ అదౌలాకు కటాంగా అధ్యక్షుడు మోయిసే షోంబేనుండి ఒక సందేశాన్ని తీసుకొని ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ప్రతినిధి మహ్మద్ ఖయారీ నిన్న కటాంగా నుండి బయలుదేరాడు.

కాంగో ప్రభుత్వానికి కటాంగా ప్రభుత్వానికి మధ్య ఆర్థిక, సుంకాల సంబంధమైన వివాదాలు పరిష్కరణను షోంబే ప్రతిపాదించి ఉన్నాడు. కాని దానికి అదౌలా అధికారికంగా ఏమీ జవాబు పంపలేదు

ఇప్పటికయినా షోంబే లియోపాల్డువిల్‌పోయి చర్చలు జరిపే అవకాశము లేకపోలేదని ఖయారీ భావిస్తున్నట్లు కటాంగాలోని సమితి ప్రతినిధి కోనార్ ఓబ్రిన్ విలేఖరులతో అన్నాడు.

...——

సుర్జాపురం వెంకటేశ్వరస్వామి రథోత్సవం

ఖానాపూర్, అక్టో 27

ఈనెల 23వ తేదీ సోమవారము ఖానాపురం సమీపానగల సుర్జాపురంలో శ్రీ వెంకటేశ్వరస్వామి రథోత్సవము అతివైభవముగా జరిగినది. దాదాపు 3 వేల ప్రజలు పాల్గొన్నారు. భోజనవసతి కూడా ఏర్పరచినారు. రైతులకు వ్యవసాయ సంబంధమైన విషయములు స్థానిక సర్పంచ్ సమక్షాన అనేకమంది రైతులకు శ్రీ టి. లింబగిరి (గ్రామ సేవకుడు) తెల్పినాడు.

—

హైదరాబాద్‌లో ఇన్‌కంటాక్స్ అధికారుల సభ

హైదరాబాద్, అక్టోబర్ 27

అక్టోబర్ 30 నుండి నవంబర్ 4 వరకు హైదరాబాద్‌లో ఆదాయపన్ను అధికార్ల సభ జరుగుతుంది. దీనికి ఇన్‌కమ్‌టాక్స్‌శాఖ ఉన్నతాధికారులు ఇతర రాష్ట్రాల ప్రతినిధులు హాజరవుతారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రణాళికా ప్రచార ఉత్సవాలు

నవంబర్ 1 నుండి డిసెంబర్ 7 వరకు

హైదరాబాద్, అక్టోబర్ 27

ఆంధ్రప్రదేశ్‌లో 1961 నవంబరు 1 వ తేదీనుంచి డిసెంబరు 7 వరకూ ప్రణాళిక ఉత్సవాలు జరుగుతాయి. కేంద్రక్షేత్రప్రచార సంస్థ కేంద్రసమాచార రేడియో మంత్రిత్వశాఖ, రాష్ట్ర ప్రభుత్వాల ఇతర శాఖలూ సంయుక్తముగా వీటిని నిర్వహిస్తూన్నాయి. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక సాధించిన ప్రగతినీ, తృతీయ ప్రణాళికలోని కార్యక్రమాలను ప్రజల దృష్టికితీసుకు రావడమే వీటి లక్ష్యం.

రాష్ట్రంలోని వివిధ జిల్లాలలోనూ, ఒక్కొక్క జిల్లాలోవారం రోజుల నుంచి యీఉత్సవాలు మొత్తం 5 వారాలపాటు నిర్వహించబడతాయి. ఈ ఉత్సవ కార్యక్రమము వివరాలు యీక్రింద ఇవ్వబడ్డాయి.

1961 నవంబరు 1 నుంచి 7 వరకూ హైదరాబాదు, మెదక్, నల్లగొండ జిల్లాలు.

1961 నవంబరు 8 నుంచి 14వరకూ వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలు.

1961 నవంబరు 16 నుంచి 22 వరకూ మహబూబ్ నగరం, కర్నూలు అనంతపురం, కడప జిల్లాలు.

1961 నవంబరు 23 నుంచి 29 వరకూ చిత్తూరు, నెల్లూరు, గుంటూరు కృష్ణా జిల్లాలు.

1961 నవంబరు 30 నుంచి డిసెంబరు 7 వ తేదీవరకూ పశ్చిమ గోదావరి, తూర్పుగోదావరి, విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలు.

జిల్లా, కళాశాల, విశ్వవిద్యాలయాల స్థాయిలోవిద్యార్థులకు వక్తృత్వ వ్యాస రచన పోటీలు నిర్వహించడం యీ ఉత్సవాలలో ఒక ప్రత్యేకత.

రాష్ట్ర రాజధానిలో జరిగే ఇంగ్లీషు వాగ్వివాద పోటీలో ప్రథమ స్థానం పొందిన విశ్వవిద్యాలయ జట్టుకు కేంద్ర సమాచార, రేడియోమంత్రిత్వశాఖకు చెందిన క్షేత్ర ప్రచారశాఖ ఒక షీల్డు బహూకరిస్తుంది. దీనికితోడు ఇంగ్లీషు వాగ్వివాద పోటీలో ప్రజ్ఞ ప్రదర్శించిన ముగ్గురికీ, తెలుగు వాగ్వివాద పోటీలో ప్రజ్ఞ ప్రదర్శించిన ముగ్గురికీ వ్యక్తిగత బహుమతులుకూడ యివ్వబడతాయి.

అంతర్విశ్వ విద్యాలయ ఇంగ్లీషు వ్యాస రచనపోటీలో ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాలు పొందిన వ్యాసకర్తలకు మూడు బహుమతులు ఇవ్వబడతాయి.

ప్రణాళికా సందేశాన్ని ప్రజలకు అందజేయడానికి, అభివృద్ధి కృషికి వారి సహకారాన్ని సాధించడానికి కేంద్ర సమాచార, రేడియోమంత్రిత్వశాఖకు చెందిన క్షేత్రప్రచారశాఖలూ, రాష్ట్ర సమాచారశాఖకు చెందినజిల్లా ప్రజాసంబంధపు శాఖోద్యోగులు సమన్వితకృషి సాగిస్తారు. ఈకార్యక్రమాలను ఏర్పాటు చేయడంలోజిల్లా పరిషత్తులు పంచాయతీ సమితుల అనధికార సంస్థల సహకారం కూడా వారికి లభిస్తుంది.

ఈప్రణాళికా ఉత్సవాలలో భాగంలో రాష్ట్రరాజధానిలోనికొన్ని ముఖ్యమైన స్వచ్ఛంద సంస్థలు గోష్ఠులను ఏర్పాటు చేస్తున్నాయి.

—

నీరా, తాటిబెల్లం సొసైటీలకు గీత లైసెన్సులు

మంజూరు చేయవలసిందని శ్రీ అంకెం వెంకటపతి అభ్యర్థన

హైద్రాబాదు, అక్టోబరు 27

రాష్ట్ర తాటిబెల్లం ఉత్పత్తి పరిశ్రమ సహకార సంస్థల సమాఖ్య అధ్యక్షులు శ్రీ అంకెం వెంకటపతి (మచిలీపట్నం) మొన్న యిక్కడ రాష్ట్ర మద్యనిషేధశాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్‌ను కలుసుకొనిరాష్ట్రములోని నీరా, తాటిబెల్లం సొసైటీలకు గీత లైసెన్సులు మంజూరు చేయవలసిందని అభ్యర్థించారు.

—

సర్పంపేటలో కొండ తెగల వారికి పాఠశాల

సర్దార్ పటేల్ స్మారక నిధినుండి 11 వేలు విరాళం

వరంగల్, అక్టో 27

కొండ తెగల ప్రాంతానికి చెందిన సర్పంపేటలో కొండజాతులవారి బిడ్డలకు విద్యాసౌకర్యాలు కల్పించే నిమిత్తము పాఠశాల భవనమును నిర్మించుటకు సర్దార్‌పటేల్ స్మారక నిధి నుంచి రు. 11 వేలు మంజూరు చేయబడ్డాయని జిల్లాకాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి కె. కనకరత్నమ్మ ఎం. ఎల్. ఏ. తెలియచేశారు. భవన నిర్మాణానికై స్థలాన్ని నిర్ణయించి పని ప్రారంభించబడుతుందని ఆమె పేర్కొన్నారు.

చైనా - రష్యా విభేదాల బహిరంగస్థిరీకరణ

చైనాపత్రికలలో ప్రచురణల విశేషాలు

పెకింగ్, అక్టోబరు 27

దాదాపు ఏడాదిన్నరనుండీ కమ్యూనిస్టు కూటమిలో అభిప్రాయ భేదాల విషయాన్ని చైనా బహిరంగముగా అంగీకరించడానికి నిరాకరిస్తూ వచ్చినప్పటికీ యిప్పుడిక బైటపడేస్థితికి చేరుకున్నట్లు అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

మాస్కోలో సాగుతున్న సోవియట్ కమ్యూనిస్టు కాంగ్రెసు సమావేశములో అల్బేనియా కమ్యూనిస్టు నాయకత్వముపై దుమ్మెత్తిపోత సాగుతున్న విషయము పాఠకులెరిగినదే. ఇదేసందర్భముగా అకస్మాత్తుగా చైనాప్రధాని చౌ ఎన్ లై మాస్కోనుండి బయలుదేరి యీసభలో పాల్గొనవలసిన కార్యక్రమాన్ని రద్దుచేసుకొని పెకింగ్ వెళ్ళిపోయిన సంఘటనపై కూడా అభిజ్ఞవర్గాలు యీ మధ్య వ్యాఖ్యానిస్తూ రష్యా, చైనాల మధ్య అభిప్రాయ భేదాలే ఇందుకు కారణముగా పేర్కొన్నాయి.

ఇప్పుడిక చైనా స్పష్టముగా తాను అల్బేనియాపక్షము వహించి కృశ్చేవ్ తదితర నాయకుల ధోరణిని వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించగల వాతావరణం ఏర్పడినట్లు అభిజ్ఞులు భావిస్తున్నారు. చౌ ఎన్ లై అక్టోబరు 24నసే పెకింగ్ చేరుకోగా పెకింగు మేయర్ పెంగ్ చెన్ తదితర చైనా ప్రతినిధివర్గ సభ్యులు లెనిన్‌గ్రాడ్‌కు వెళ్లడాన్ని పెకింగు ఈవెనింగు న్యూస్ పత్రిక గతరాత్రి పతాకశీర్షికతో ప్రచురించింది. అల్బేనియాలో ప్రగతిని అభినందిస్తూ అక్కడి పారిశ్రామిక, వ్యవసాయ నాయకుల చిత్రాలనుకూడా యీ పత్రిక ముఖపత్రంలో ప్రచురించింది.

అల్బేనియన్ కమ్యూనిస్టు నాయకులపై సోవియట్ కమ్యూనిస్టు కాంగ్రెసులో కావించిన ఆరోపణలే చైనా నాయకులకుకూడా వర్తిస్తాయనితెలుస్తున్నది. ఆ విషయము ఇంకా ఇరుపక్షాలవారూ బహిరంగంగా చెప్పడం లేదు. చౌ ఎన్ లై తిరిగి రావడానికి, ఇతర సభ్యులు కాంగ్రెసు సమావేశాలలో పాల్గొనకుండా లెనిన్‌గ్రాడ్ వెళ్ళడానికి కారణమేమిటో ఇంకా స్పష్టపరుచబడడంలేదు.

అల్బేనియా నాయకులపైకృశ్చేవ్ తదితరుల ఆరోపణలు, తమకు చైనా బలము ఉన్నదనే అల్బేనియా నాయకుల జవాబుల్ని పూర్తిగా పీపుల్స్ డైలీ ప్రచురించింది. ఈ ప్రచురణద్వారా చైనాప్రజలకు ఉన్న పరిస్థితిని తెలుపడము జరుగుతున్నదని త్వరలో పార్టీ అధికార ప్రకటన వెల్వడ వచ్చునని కూడా అనుకుంటున్నారు.

—

దక్షిణాఫ్రికా విధానాల తీవ్ర విమర్శ

సమితి రాజకీయ సంఘంలో

న్యూయార్కు, అక్టోబర్ 27

జాతి వివక్ష విధానాల నిరసన సందర్భంగా ఐక్యరాజ్య సమితి ప్రధాన రాజకీయ సంఘంలో గతరాత్రి తిరిగి దక్షిణాఫ్రికా తీవ్రవిమర్శకుగురైంది.

అయితే ఆఫ్రికా ప్రతినిధులు మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితినుండి దక్షిణాఫ్రికా బహిష్కరణగానీ దక్షిణాఫ్రికా ప్రభుత్వంపై ఆర్థిక దిగ్బంధన కాని అనుసరణీయంకాదని అభిప్రాయం వెల్లడించారు.

లిబియా ప్రతినిధి మన్సూర్ కిఖియా మాత్రం దక్షిణాఫ్రికాను ఐక్యరాజ్య సమితి నుండి బహిష్కరించాలన్న ఘానా సూచనను బలపరి

ప్రకటన

హైదరాబాద్ యూసిఫ్ గూడలోగల శ్రీ పల్లె బోచయ్యగారి స్వంతమైన 86 సర్వే నెంబర్ గల 6000 (ఐదువేల) చదరపు గజాల భూమి నేను కొనుచున్నాను. ఈ భూమిపైన ఎవరికైనా హక్కు ఉండి గిర్వి లేక రహన్ ఉన్న వారందరు బయలుదేరి వచ్చి నాతో మాట్లాడగలరు గడువు దాటినట్లు సదరు భూమిని బాజావితా రిజిష్టరీ చేయించుకొనగలను. తర్వాత ఎవరి ఆక్షేపణ చెల్లనేరదు.

ఇట్లు
రాణి మోతీబాయి
ఇంటి నెం. 6-3-863 అమీర్ పేట
హైదరాబాద్-16.

దివాన్ దేవిడీలో
29-10-61 ఆదివారం
ఉ॥ 10-0 గం॥ వేలం

రంగూన్ టేక్ వుడ్ దూలములు, వాసములు తలుపులు, కిటికీలు, ఇనుపకమ్ములు, గడ్డలు, వందలాది జింక్ షీట్లు. ఉపయోగాత్మకమైన నిర్మాణపు వస్తువులు మిలిటరీ బ్యారెక్స్ సామగ్రి, ఫర్నిచర్, కార్పెట్, డ్యూరీలు, సైకిళ్ళు, గృహాలంకరణ వస్తువులు గలవు.

నేడే తనిఖీ
జె. మూసా & సన్స్
ఆక్షనీర్స్

మీ బట్టలను చూచి గర్వపడండి



వాటిని డెట్‌తో ఉతకండి

- డెట్‌తో ఉతికిన బట్టలు ప్రకాశవంతమగును.
- డెట్‌తో గల మరికొని పదార్థ ప్రత్యేక ద్రవ్యములు మీ బట్టలకు [illegible] నుండు ప్రకాశవంతము చేయగలవు.
- డెట్‌తో ఉతికిన అతి పెళుసైనవి కూడ డెట్ సంపర్కమునకు మరికి గదన్న పొడవు. మీరు డెట్‌తో ఉతికిన బట్టలను ప్రత్యేకముగా నీలి పెట్టనవసరములేదు. తెలుపువచ్చుటకు అదికముగా ఏదేయేయా వాడవలసిన నేదు. ఎందుచేతనగా డెట్‌లో అన్నిటిలో నీలిరంగు కలదు.
- డెట్‌తో ఉతికినవనిని ఆరుదల చల్లతో [illegible] బట్టలన్నవాటి ఉన్నవీటి మరియు మంచిదిటిలో బాగా డెట్ శక్తివంతముగా [illegible] అది నమ్మదగిన సుడుగు [illegible] డెట్ [illegible] బట్టలను— నూలు, నీల్కు, లేమాన్, దస్తు—తెలుపు [illegible] రంగులు, [illegible]

డెట్ అతి తెల్లగాను, అతి కాంతిగాను ఉతుకును!

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లి., బొంబాయి

Shdp: S.O.M. 21 Tel

బార్గెయిన్ ఆఫర్: 37 న.పై. ఆఫ్

డెట్ మీడియం డబుల్ ప్యాక్‌కు

స్టాకు పూర్తి కాకమునుపే త్వరపడండి!

మెసర్ కల్వ సూర్యనారాయణ
ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412

హైదరాబాద్, అక్టోబర్ 27
(క్వింటాల్ ధరలు)

క్వింటాల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్లు బియ్యం	67 00 80.00
గుజ్జులు	61 00 68 00
నెం 19 నెంబర్లు	55.00 60-50
దొడ్డు బియ్యం	50 00 52 50
గర్కలు	52 00 54 00
వాసరకాయలు	54 00 60.50
బంగారుతీగలు	66 00 68 00
గొల్లెలియ్యం	45-00 48.00
24 నెంబర్లు	66-00 68.50
ఎస్.టి.టి. బియ్యం	69-00 79.00
కొత్తసాంబర్లు	69 00 77-50
పాతసాంబర్లు	71-00 78 50
కుసుమ బియ్యం	61.00 62-00
పచ్చజొన్నలు	28-00 31-12
చట్టిజొన్నలు	82-00 85-70
తెల్లజొన్నలు	36-00 40-00
వసువు	115-00 128-00
కందులు పెద్దవి	49-00 45-50
కందులు చిన్నవి	35-00 36-50
మినుములు	52-00 55-00
సెనగలు	43.00 47-00
పెసలు	36-00 40-50
పులవలు	80-00 81-00
తెల్లం	87-00 89-50
మిరపకాయలు	95 00 170-00
చింతపండు	70-00 110-00
పుల్లిగడ్డ	28 00 32-50
యెల్లిగడ్డ	90-00 108-00
తెల్ల నువ్వులు	86-00 105-00
ఆముదాలు	60-00 65-00
ధనియాలు	62-00 65-00
కుసుమలు	42-00 44-50
యిలాతిపల్కు పెద్దది	102-00 107-00
యిలాతికాయసం॥18	62-00 70-00
బన్సి గోధుమలు	58-00 62-00
కర్ బతి గోధుమలు	52-00 55-00
పత్తిగింజలు	23-00 31-00
కందిపప్పు పెద్దది	61.00 68-00
కందిపప్పు చిన్నది	52-00 54-00
సెనగపప్పు	48 00 55-50
మినుపపప్పు	74-00 76 00
పెసరపప్పు	53-00 55-50
పల్కునూనె 10 కిలో	16-87 17.00
కల్లిపిండి	24-50 25-00
అనుములు	86-0-0 88-00

ఈప్రకారము యీరోజు అయిన ధరలువాయించినాము. గిట్టినసరకులు పంపవచ్చును, తెప్పించుకోవచ్చును.

...—

వెండిబంగారుధరలు

సముద్రాల రాఘవయ్యగారి చంద్రయ్య సిద్దంబర్ బజారు
ఫోన్ నెం. 4890.

హైదరాబాదు, అక్టోబర్ 27

బంగారము	145-00
ఆశోక్ చీపులు	145.25
నవరన్	95-00
వెండి 100 తు.	286-50
చిల్లర	2-40

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

ఆదివారం అక్టో 29

49.1 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-3 సుప్రభాత్, 6-35 భక్తి రంజని (విజయవాడనుండి రిలే), 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె॥వా, 7-15 "అమరవాణి", 7-30 రత్నాకర్ వ్యాన్: సరోద్, 7-45 సంగీత శిక్షణ, 8-00ఆం-వా, 8-15హిం-వా, 8-30 ఇండియన్ మార్ట్యూన్స్, 8 35 సుబద్ధ సంగీతం: మంచాల జగన్నాధరావు: వీణ, 8-45 పిల్లలకు పాటలు. 9-00 "బచ్చోంకేలియే" 9-30 టి.టి.సీత నేతి శ్రీరామశర్మ: వయొలిన్ అట్లూరి వెంకటేశ్వరరావు మృదంగం, 10-00 బేగం అఖ్తర్: గాత్రం, 11-00 ప్రసార సమాప్తి

మ॥ 12.30 చిత్రజగత్. 1-00 రంగవల్లి స్త్రీల కార్యక్రమము, 1-45 విరామసంగీతం, 1-50 తె॥వా, 2-00 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్, 2-10 ఉ-వా, 2-20 బాలవినోదము పిల్లల కార్యక్రమము, 3 00 కొత్తకగోలు నాటిక రచన: ఎస్. కేశవస్వామి గిరిజా కల్యాణం సంగీత రూపకము రేడియో అనుసరణ, నిర్వహణ: రజని 4-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి". 7-00 తె-వా, 7-15 కన్నడ శ్రోతలకు, చిత్ర గీత్, 7-30 నాటిక (ఉర్దూ), 8-00 చిత్రసీమ, 8-30 హాఫీజ్ అహ్మద్ ఖాన్, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీనుండి రిలే, 9-45 సుబద్ధ సంగీత్, 10-00 వాద్య బృందం: నిలయ విద్యాంసులు, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 టి.టి.సీత నేతి శ్రీరామశర్మ: వయొలిన్ అట్లూరి వెంకటేశ్వరరావు: మృదంగం, 9-30 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాదు ఎ వలె, 2-10 శాస్త్రీయ సంగీతము, ముసిరి సుబ్రహ్మణ్యఅయ్యర్, 2-20 హైద్రాబాద్ ఎ వలె. 4-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె. 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 పదం, జావళి.తిల్లానా: నిలయ విద్యాంసులు. 8-00 హైదరాబాద్ఎ వలె. 9-15 రాగలక్షణం. భూపాల ఉదాహరణాత్మక ప్రసంగం వింజమూరి వరదరాజ అయ్యంగార్, 9-30 హైదరాబాద్ ఎవలె. 9-45 పోతన యుగము నాటిక రచన: విశ్వనాధ సత్యనారాయణ, 10-30వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357. 1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 భక్తి రంజని, 6-55 ప్రసారవిశేషాలు, 7-00 తె-వా, 7-15 అమరవాణి సంస్కృత కార్యక్రమం(హైద్రాబాద్ నుండిరిలే) 7-30 త్యాగరాజ కృతి సమామ్నాయం డి. పాండురంగరాజు, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 పాలవెల్లి చిన్నపిల్లల కార్యక్రమము, 9-00ప్రసారసమాప్తి.

మ॥ 12-30 ద్వారం రమణకుమారి యిలాతిపల్కు పెద్దది 102-00 107-00 యిలాతికాయసం॥18 62-00 70-00 బన్సి గోధుమలు 58-00 62-00 కర్ బతి గోధుమలు 52-00 55-00 పత్తిగింజలు 23-00 31-00 కందిపప్పు పెద్దది 61.00 68-00 కందిపప్పు చిన్నది 52-00 54-00 సెనగపప్పు 48 00 55-50 మినుపపప్పు 74-00 76 00 పెసరపప్పు 53-00 55-50 పల్కునూనె 10 కిలో 16-87 17.00 కల్లిపిండి 24-50 25-00 అనుములు 86-0-0 88-00

1-00 వీణాయుగళం, 1-30 లలిత సంగీతం, వింజమూరి సరస్వతి, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-00 హైద్రాబాద్ వలె. 4-00 వాతావరణ సూచన,ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-30 కల్పలత-శ్రోతలు కోరినపాటలు,8-00 చదలవాడ సుబ్బయ్య: వయొలిన్ తె సింహాచలశాస్త్రి: మృదంగం, 9-00 ఆం.వా, 9-15 లలిత సంగీతం: వింజమూరి సరస్వతి. 9-30 ఢిల్లీనుండి రిలే. 9-45 శ్రీనాధ యుగము నాటిక (హైద్రాబాద్ నుండి రిలే), 10-15 బేగం అఖ్తర్; ఠుమ్రీ. 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

రామన్నపేటతాలూకాలో విపరీత వర్షాలు

వరద ప్రమాదంలో వేలరూపాయల విలువగల పంటల నష్టము

(మా విలేఖరి)

నల్గొండ, అక్టోబరు 27

రామన్నపేటతాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నరసింహారెడ్డి ఒక పత్రికా ప్రకటనలో ఈ విధముగా పేర్కొన్నారు:

రామన్నపేట తాలూకా ప్రాంత గ్రామాలలో గతవారములో 8రోజుల పాటు నిరవధికముగా వర్షాలు కురిసి నందున వరదలు చాలా ఉద్ధృతముగా సంభవించినవి. సిద్ధమైనవరిచేలు పూర్తిగా వరదలలో మునిగిపోయినవి చాలా గ్రామాలలో గృహములు కూలిపోయాయికూడా, పశువులనష్టం నగాని జనష్టంగాని జరుగలేదు

రామన్నపేట తాలూకా కేంద్రానికి తూర్పుప్రాంతములోగల ఒక చెరువుకు గండి పర్పడి చెరువు పాగుబడిలో నున్న భూములలోని సిద్ధమయిన వరిచేలు పూర్తిగా పాడైపోయినవి. సుమారు 20వేల రూపాయల విలువ గలపంట నష్టమైనది.

అసిఫ్‌నగర్ ప్రాజక్టు కాలువకు ఇరువైపులగల దుబ్బాక, మునిపంపుల, పల్లివాడ, గ్రామాదులవద్ద కాలువకు గండ్లు పడటమువలన 50వేల రూపాయల పంటలు నష్టము అయినవి.

శాలిగౌరవరం ప్రాజక్టు కాలువకు కూడా గండ్లుపడి విపరీతమైన పంటల నష్టము జరిగినది.

నల్లగొండజిల్లాలో చాలా చోట్ల కూడా విపరీత వర్షాలవలన సిద్ధముగా ఉన్న వరిపైరులు చాలామట్టుకు దెబ్బతిన్నట్లు తెలియుచున్నది. కొన్ని గ్రామాలలో కుంటలకు గండ్లు యేర్పడ్డాయి. చాలా ప్రాంతాలలో జాళ్లు పట్టిన మూలముగా ఆముదపు చేలు కూడా సంతృప్తికరముగాలేవు. జాళ్ళ వలన కంచెలలో గడ్డి పూర్తిగా పనికి రాకుండా పోయి పశువులకు మేత కరువు యేర్పడే పరిస్థితి కొన్ని కొన్ని గ్రామాలలో సంభవిస్తున్నదట.

మునుగోడ్, చిట్యాల అప్రోచ్‌రోడ్

గత సంవత్సరము కరువు నివారణ పథకముక్రింద మునుగోడ్ చిట్యాలకు వేయబడిన అప్రోచ్‌రోడ్ ఈమధ్య పడిన వర్షముల మూలమున చాలా చోట్లలో గండిపడి రాకపోకల సౌకర్యాలు సాఫీగా జరుగుటలేదు. ఈరోడ్ త్వరలో పునర్ నిర్మాణము జరుగవలసిన అవసరము యెంతైనా కలదని తెలుస్తున్నది.

...—

ఆంధ్ర చేనేతసహకార సంఘముపై వ్యతిరేక తీర్పు?

(స్వ. వి.)

విజయవాడ, అక్టోబర్ 27

కాపట్లకోపరేటివ్ సబ్ రిజిస్ట్రారు శ్రీ ఎ. వెంకయ్యగారిఎదుట ఆంధ్రి చేనేత సహకార సంఘము వారి పూర్వపు మేనేజరుగా పనిచేసిన శ్రీ కె.సత్యనారాయణరావుపై "ఆర్బిట్రేషన్‌దావా" వేసియున్నారు. దావాను జాగరూకతతో పరిశీలించి పైదావాను కొట్టివేసినారు.

వారు తమ తీర్పులో శ్రీ సత్యనారాయణరావును విచారించగా ఆయన మేనేజరుగా సక్రమముగా,న్యాయ సమ్మతముగా,సొసైటి పురోభివృద్ధికై పాటుపడెనని చెప్పిరి.

విచిత్ర ప్రవృత్తిగల ఆబోతు

(మా. వి)

నల్గొండ, అక్టో 27

నల్లగొండ జిల్లా దేవరకొండ తాలూకాలోని ముల్కలపల్లి గ్రామములో ఒక దేవత పేరుపై విడువబడిన ఆబోతు మార్గములో పడయినా యెడ్లబండి నడుస్తూపోతుంటే దానిని ఢీకొని బండిని క్రింద పడవేయుటకు ప్రయత్నము చేస్తున్నది. కాని అనమయములో బండినుండి యెడ్లను విడిచి వేసినచో ఎవరికీ ఏమీ హానిచేయకుండా ఆ ఆబోతు తనదారిన తానుపోతుంది.

లఘు పరిశ్రమల సలహా సంఘ పునర్నిర్మాణం

హైదరాబాదు, అక్టో 27

రాష్ట్రప్రభుత్వము లఘుపరిశ్రమలను అభివృద్ధి చేయుటకయి ఒక సలహా మండలిని లఘు పరిశ్రమల శాఖ మంత్రి అధ్యక్షతన యీ నెల 20 న పునర్నిర్మించినట్లు ప్రకటించింది ఈ సంఘము 2 సంవత్సరాల పాటు అధికారములో వుంటుంది. దీనిలో 8 మంది అధికారులు, 30 మంది అనధికారులు సభ్యత్వము కలిగివుంటారు. కార్యదర్శి నిర్ణయించిన స్థలములో యీ సంఘం ప్రతి నాలుగు మాసాలకు సమావేశమవుతుంది.

ఈసలహా సంఘం మొదటి తరగతి కమిటీ హోదాకలిగి వుంటుందని యిందలి అధికార సభ్యులు వారి స్థాయికి సంబంధించిన నిబంధనలప్రకారము టి.ఏ.ను పొందటానికి అర్హత కలిగివుంటారని అనధికార సభ్యులు మొదటి తరగతి కమిటీ సభ్యులకు లభించే టి.ఏ.ను, పొందే వీలుకల్పించబడినదని రాష్ట్రప్రభుత్వం యీసందర్భంలో చేసినప్రకటనలో పేర్కొన్నది. ఈబోర్డు వ్యవహారాలపై లఘు పరిశ్రమలశాఖ జాయింటు డైరెక్టరు అజమాయిషీ వుంటుందని ప్రభుత్వ ప్రకటనలో పేర్కొనబడినది. ఈసలహా సంఘంలో యీక్రిందివారు అధికార అనధికార సభ్యులుగా వ్యవహరిస్తారు.

అధ్యక్షులు-లఘు పరిశ్రమల మంత్రి, అధికార సభ్యులు—పరిశ్రమలు, వాణిజ్య శాఖల ప్రత్యేక డైరెక్టర్, లఘు పరిశ్రమల సర్వీసు యిన్‌స్టిట్యూట్ డైరెక్టర్. పారిశ్రామిక వాడల జాయింటు డైరెక్టరు, (పరిశ్రమలు, ఆరోగ్యశాఖ) ఆర్థిక సలహాదారు, ఫ్యాక్టరీల చీఫ్ యిన్సుపెక్టర్, ఉప్పల్‌లోని సెంట్రల్ రిసెర్చి లేబొరేటరీ డైరెక్టర్, ఉస్మానియా యూనివర్సిటీ కెమికల్ టెక్నాలజీ శాఖాధిపతి డా॥ కులకర్ని. అనధికార సభ్యులు-లఘుపరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ ఉపాధ్యక్షులు శ్రీ టి. వి. జి. నాయుడు, విజయవాడ వసంత సోప్ వర్క్స్ మేనేజింగు పార్టనరు శ్రీ ఎస్.రామకృష్ణ; శ్రీ నూచర్ల సుబ్బారావు చైర్మెన్, లఘుపరిశ్రమల చేంబర్ పాన్ బజార్, సికిందరాబాదు; శ్రీ పి. ఎల్. భండారి (సిర్పూర్ పేపరు మిల్స్, సిర్‌సిల్క్ సంస్థల కార్యదర్శి) సోమాజీగూడా; శ్రీ విద్యాసాగర్ దుపాజ్ ఎం. ఎ, ఎల్ ఎల్.బి. జీరా, సికిందరాబాదు; దందు కృష్ణమూర్తి బి.ఎస్సి, (ఆర్యన్ యిండస్ట్రీస్) వాకర్స్‌టౌన్, సికిందరాబాదు, శ్రీ సి. ఎ. ఎన్. రాజు (బయోలాజికల్ ప్రొడక్ట్సు ప్రయివేటు లిమిటెడ్) డైరెక్టర్ సనత్‌నగర్, (హైదరాబాదు) శ్రీ వై. ఎస్ రావు (చైర్మెన్ క్రాస్ అండ్ కాపర్ సెంట్రల్ కోపరేటివ్ సొసైటీ) సికిందరాబాదు, శ్రీ కె. వి. పద్మనాభరావు (బెజవాడ మెటల్ అండ్ స్టీల్ యిండస్ట్రీస్ టెక్నికల్ డైరెక్టర్, లఘుపరిశ్రమల సంఘ కార్యదర్శి) విజయవాడ; వాసుదేవ్ నాయక్ ఎం. ఎల్. ఏ; హైదరాబాదు; అబ్దుల్ రజాక్ ప్రిన్సిపాల్ బహదూర్ ఖాన్ సాంకేతిక కళాశాల బొగ్గులకుంట, శ్రీ ఎస్. ఆర్. వెంకటేశం హైదరాబాదు శ్రీ సి రంగయ్య పటంచేరు; శ్రీ మాధవ్ మల్ నిజామాబాదు; శ్రీ అమర్ చంద్ పెద్దపల్లి (కరీంనగర్ జిల్లా) శ్రీ పి. సూర్యనారాయణ (వరంగల్) శ్రీ యం. తిరుమలరావు విజయవాడ; శ్రీ ఎ. రామచంద్రరావు ఏలూరు శ్రీ యం. నరసింగరావు పెదపూడి (సామర్లకోట) ఈశ్వర్ లాల్, ఆర్. శాస్త్రి విశాఖపట్నం. శ్రీ పి. ఎస్. వెంకటేశ్వరరావు గుంటూరు, శ్రీ రాఘవరెడ్డి చిత్తూరు, శ్రీ జి. రాజగోపాల్ కుప్పం (చిత్తూరుజిల్లా) ఎస్. సులేమాన్ కడప; శ్రీ బి. ఆర్. బగిరా, కడప, శ్రీ గిట్టా వెంకటస్వామి. ఉరవకొండ (అనంతపురం జిల్లా) అందుల్ కరీం నమియార్ ఆదోని (కర్నూలుజిల్లా), శ్రీ సంపత్‌మల్లి రెడ్డి కర్నూలు, శ్రీ ఎ. వి. రామయ్య. మార్కాపురం (కర్నూలుజిల్లా).

శ్రీఅశోక్ మెహతా

లక్నో, అక్టోబర్ 27

అఖిలభారత ప్రజా సోషలిస్టు పార్టీ అధ్యక్షులు అశోక్ మెహతా ఉత్తర ప్రదేశ్‌లోని దేవేరియా పార్లమెంటరీ నియోజకవర్గంనుండి పోటీ చేయగలరని తలచబడుతున్నది.

'ఆత్మరక్షణకు ఏమాత్రం వెనుదీసేది లేదు'

ఇండియాపై బలప్రయోగానికి దిగదలిచేవారికి కాశ్మీర్ ప్రధాని హెచ్చరిక

శ్రీనగర్, అక్టో 27

భారత దేశానికి బలప్రయోగం ద్వారా పనులు నెరవేర్చుకోవాలన్న అభిప్రాయం లేదని ఒకవేళ ఎవరైనా ఇండియామీద బలప్రయోగానికి దిగితే మాత్రం ఆత్మరక్షణకు ఏమాత్రం వెనుదీసేదిలేదని కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాంమహ్మద్ అన్నారు.

నిన్న వార్షిక క్రీడోత్సవాల సందర్భముగా జమ్మూ-కాశ్మీర్ మిలీషియా యూనిట్లసమావేశంలో ప్రసంగిస్తూ బక్షీ గులాంమహ్మద్ అజ్ఞానం, దారిద్ర్యం, అనారోగ్యాలనుండి ప్రజలు అభ్యున్నతికి నడిచే దుకై భారతదేశం ఆర్థిక పరిపుష్టిని సమకూర్చుకోవాలని కంకణం ధరించిందనీ అందుకనే తనసైనికబలం పెంపుదలకన్న ముఖ్యంగా పారిశ్రామికాభివృద్ధికి ప్రాధాన్యం యివ్వబడుతున్నదని బక్షీ గులాంమహ్మద్ అన్నారు.

కాశ్మీర్ విముక్తికి మిలీషియా కృషి త్యాగాలు ఎలా దారితీసినదీ పేర్కొంటూ బక్షీ గులాంమహ్మద్ ఉత్తరాన చైనా, పశ్చిమాన పాకిస్తాన్‌లు ఛాలెంజి చేసి దురాక్రమణలకు పూనుకుంటున్న తరుణంలో దేశప్రేమ, స్వాతంత్ర్య రక్షణల ఆశయాలతో మిలీషియా తిరిగి కృషి చేయాలని ఆయన ఉద్బోధించారు.

...—

మరో 25 వేలు అమెరికావిరాళం

ప్రధాని సహాయ నిధికి

న్యూఢిల్లీ, అక్టో 27

ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధికి మరి 25,000 రూపాయలు విరాళం ఇస్తున్నట్టు అమెరికా రాయబార కార్యాలయం తెల్పింది.

ఇటీవల బీహారు, ఉత్తరప్రదేశ్‌లలో వచ్చిన వరదలవల్ల నష్టపడినవారి సహాయార్థం ఈ విరాళం ఇస్తున్నారు. దీనితో ఈయేడు ఇండియాలో వరద బాధితుల సహాయార్థము అమెరికా ఇచ్చిన విరాళం 55,000 రూపాయలు అయింది.

జూలై నెలలో రెడ్‌క్రాస్ సంఘం వరంగా వరద బాధితుల సహాయార్థం అమెరికా 25,000 రూపాయలు విరాళం ఇచ్చింది. ఆ తర్వాత పూనా వరద బాధితుల సహాయార్థం మహారాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి 5,000 రూపాయలు ప్రత్యేక విరాళం యివ్వటం జరిగింది.

ఐక్యరాజ్య సమితి దినోత్సవం

సంగారెడ్డి, అక్టో 27

ఐక్యరాజ్య సమితి దినోత్సవ సందర్భముగా జిల్లా పరిషత్ హయ్యర్ సెకండరీ పాఠశాలలో కార్యక్రమాలు ఏర్పాటు చేయబడినవి. సాయంత్రం ఐక్యరాజ్యసమితి, భారత పతాకాలు ఎగురవేయబడ్డాయి. ప్రధానోపాధ్యాయులు శ్రీ ఖాజీ గులాంహుసేన్ అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. సభలో మాట్లాడుతూ శ్రీ వీరమల్లా గౌడ్, మానవమనుగడకు సమితి అవసరమన్నారు. ఐక్యరాజ్యసమితి పుట్టుపూర్వోత్తరాలను శ్రీ నిజాముద్దీన్ వివరించారు మారణ హోమాలు. నశించి, శాంతి నెలకొనటానికి సమితి బలపడాలన్నారు. శ్రీ ఆనందాచార్య తోటి మానవులెందరో జానిసత్వంలో నివసిస్తున్నారనీ, ఐక్యరాజ్య సమితి సైనికంగా బలపరచబడి, దేశాలు తమ సైన్యాల్ని, ఆయుధాల్ని పూర్తిగా తగ్గిస్తే మానవుడ్ని ప్రపంచంలో ఎక్కడున్నా గౌరవించటం జరుగుతుందని శ్రీఎన్. ఇన్నయ్య అన్నారు. సభానంతరం చలనచిత్ర ప్రదర్శన జరిగింది.

(మా. వి)

లారీక్రిందపడి బాలిక దుర్మరణం

నిజామాబాద్, అక్టో 27

నిన్నమధ్యాహ్నం 2 గంటల సమయంలో హిందీచరణు హైస్కూల్ ముందు ఎలక్ట్రిక్ డిపార్టుమెంట్ లారీ క్రింద రాజ్‌కుమారి అను 9 సంవత్సరాల బాలికపడి దుర్మరణం పాలైంది. లారీడ్రైవరు ఇక్రామొద్దీన్ పోలీసులచే అరెస్టు చేయబడినాడు. కేసు దర్యాప్తు జరుగుతున్నది. (మా. వి.)

...—

మ్యాటినీ ప్రదర్శనలకు కనీస వయః పరిమితి నిబంధన సడలింపు

న్యూఢిల్లీ, అక్టోబరు 27

అంతర్జాతీయ చలనచిత్రోత్సవం పూర్తి అయ్యేవరకూ, న్యూఢిల్లీలో డిలైట్, ప్లాజా,టిడోలి,తైలా సినిమా హాలులలో మ్యాటినీ ప్రదర్శనలకు 18 ఏళ్లలోపు వయస్కులు రాకూడదన్న నిబంధనను సడలించాలని ఢిల్లీ పాలక సంస్థ నిర్ణయించింది.

4వ సంయుక్త వారం
రామకృష్ణా ప్రొడక్షన్స్
టాక్సి రాముడు

తా॥ ఎన్. టి. రామారావు, దేవిక, జగ్గయ్య, రేలంగి, రాగిణి, గుమ్మడి, గిరిజ.
దర్శకత్వం: వి. మధుసూదనరావు
సంగీతం: టి. వి. రాజు.

దీపక్ అలంకార్
హైదరాబాద్. సికింద్రాబాద్
నేడు 3 ఆటలు:
2-30, 6-00 మరియు 9-30 గం॥
రాజరాజేశ్వరి రమేష్
వరంగల్ నిజామాబాద్
సిటీ భారత్
రాయ్‌చూర్ కరీంనగర్
—ఈస్టిండియా విడుదల.

నేటి రాత్రి
అన్నపూర్ణా పిక్చర్స్:
మాంగల్య బలం

తారాగణం: నాగేశ్వరరావు,సావిత్రి రంగారావు, రేలంగి, రాజసులోచన, రమణారెడ్డి, కన్నాంబగైరా.

కమల్ టాకీస్
హైదరాబాద్.
ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥
—నవయుగ రిలీజ్.

నేటి రాత్రి

నేటి రాత్రి
గోల్డెన్ ఫిల్మ్స్ సమర్పించుచున్న
టానీ వాకర్స్
వాంటెడ్
తా: సయీదాఖాన్, జానీవాకర్, విజయకుమార్, టానీవాకర్. హెలెన్ వగైరా.
రాయల్ ప్రకాష్
హైదరాబాద్ మంగల్‌హాట్
ప్యారడైజ్ - సికింద్రాబాద్
ఆటలు.- 3-15, 6-15, 9-30
—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

12 వ సంయుక్త వారం!
బసంత్ వాడియా బ్రదర్స్‌వారి
సంపూర్ణ రామాయణం
గేవాకలర్‌లో

బసంత్ -హైద్రాబాద్.
ఆటలు: 2-30, 6-00,9-30.
చిత్రా-సికింద్రాబాద్.
ఆటలు: 2-30, 6-00, 9-30.
చిత్రాడిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయములో ఈ నెల 28 నుండి 31 వరకు జరుగవలసిన వక్తృత్వ వ్యాస రచన పోటీలు అనివార్య కారణముల వల్ల వాయిదా వేయబడినవి. ఈ పోటీలు నవంబరు రెండవ వారములో జరుగుతాయి. సరియైన తేదీ తర్వాత తెలియపరచబడుతుంది.

8 వ వారం
కవితా చిత్రాస్:
వాగ్దానం
(తెలుగు)

తా: నాగేశ్వరరావు,కృష్ణకుమారి, రేలంగి, గుమ్మడి, చలం, సూర్యకాంతం, గిరిజ
ప్యాలెస్- హైద్రాబాద్.
రాజేశ్వర్ - సికింద్రాబాద్.
ఆటలు: 3-00, 6-30, 9-30 గం॥
రామా- వరంగల్.
శ్రీఫిల్మ్స్ విడుదల.

2 వ వారము
పద్మశ్రీ వారి:
శ్రీ వెంకటేశ్వర మాహాత్మ్యం
(తెలుగు) బాలాజీ
దర్శకత్వం: పి. పుల్లయ్య బి. ఎ.
సాగర్- హైద్రాబాద్
ఆటలు: 2-00, 5-45, 9-30 గం॥
—ఈస్టుఇండియా విడుదల.

14 వ సంయుక్త వారము
నవకేసన్స్:
హమ్ దోనో
తా: దేవానంద్, నందా, దేవానంద్, సాధన.
లిబర్టీ అజంతా
బషీర్ బాగ్. సికింద్రాబాద్.
3 ఆటలు: 3-15, 6-15, 9-30
మోహన్ -బారంగాబాద్.
—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

గ్రామవార్తలు

ఖమ్మంపట్టణ యువజన కాంగ్రెసు సమావేశం

(మా విలేఖరి)

ఖమ్మం, అక్టో 27

ఖమ్మం పట్టణ యువజన కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం స్థానిక వర్తక సంఘ కార్యాలయంలో పట్టణ యువజన కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ మొహ్మద్ ఇస్మాయిల్ అధ్యక్షతన జరిగింది. జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ హిరాలాల్ మోరియా ప్రారంభించారు.

శ్రీ మోరియా మాట్లాడుతూ "నిర్మాణాత్మకమైన బౌద్ధిక కార్యరంగంలో యువకుల పాత్ర ప్రధానమైనదని స్వీయ బాధ్యతలు, నిర్ణీతమైన కార్యక్రమాన్ని ముందుగా గమనించి ప్రతి యువకుడూ జాతీయ పునర్నిర్మాణ కృషిలో పాల్గొనవలసి వున్నదని. జాతీయతకు వెన్నుపోటు వేయాలని చూచే సంఘ వ్యతిరేక శక్తుల బారినుండి యువకులు జాగ్రత్తగా మసలుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కార్యదర్శి శ్రీ దాచేపల్లి బాబూరావు కృతజ్ఞతలు తెలిపారు.

బీర్ నంది గ్రామంలో యువకుని మృతి

ఖానాపూర్, అక్టో 27

ఖానాపూర్ తాలుకాలోని బీర్ నంది గ్రామంలో ఈనెల 21 వ తారీకున జగిత్యాల తాలూకా నివాసస్థుడు దాదాపు 30 సం. లు గల ఒక యువకుడు గంధకంచేటపాకులుచేయబోయి ప్రేలి చేతులుమొత్తం అంతా కాలి సమీపానగలఖానాపూర్ ఆసుపత్రికితీసుకొనిరాగా అక్కడనే మరణించాడు. (మా. వి.)

విజయ రాఘవాపురంలో నాటక ప్రదర్శనలు

రేపాల, అక్టోబర్ 27

దసరా ఉత్సవాల సందర్భములో నల్గొండ జిల్లా మహబూబ్ నగర్ తాలూకా రేపాల శివారు విజయ రాఘవాపురంలో స్థానిక "కనక దుర్గ నాట్యకళా మండలి" వారు శ్రీ కె. యల్. నరసింహారావు వ్రాసిన అభాగ్యులు, స్వార్థం నాటికలను, రేపాల గ్రామవాసులు గు నాట్యమండలివారు "తొలకరి" నాటికను ప్రదర్శించారు. (ప్ర. వి)

సోవియట్ మెగాటన్ బాంబు ప్రయోగం

ఉస్మానియా యూనివర్సిటీ "గ్రావిమీటర్" రికార్డు చేసిందని

డా॥ బాలకృష్ణ వెల్లడి

హైదరాబాద్, అక్టోబరు 27

ఉస్మానియా యూనివర్సిటీ భూతత్వ శాస్త్ర శాఖకు చెందిన గ్రావిమీటర్ యీనెల 23 వ తేదీ మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాలకు భూ ప్రకంపనంలో పెద్ద అవరోధమేర్పడ్డట్లురికార్డు చేసిందని ఆ దేశమయములో సోవియట్ యూనియన్ తన 50 మెగాటన్ బాంబును ప్రేల్చి అణ్వస్త్రపరీక్ష జరిపిందని యూనివర్సిటీ భూగోళశాస్త్ర అధ్యాపకులు డా॥ బాలకృష్ణ నిన్న యిక్కడ పి.టి.ఐ. విలేఖరితో అన్నారు. ఆరోజు రాత్రి అంతా భూ ప్రకంపనం అవరోధముతోనే నడిచిందని, బొంబాయికి పశ్చిమాన 2 వేల మైళ్ళ దూరములోయిదియేర్పడిందని ఆయన పేర్కొన్నారు. ఈనెల 25 వ తేదీ మధ్యాహ్నం కూడ యి దే పరిస్థితి యేర్పడి ఆ రాత్రి 12 గంటలవరకు భూప్రకంపనం ధ్వనులలో అవరోధం కలిగినట్లు రాత్రిఒంటిగంటకు అవరోధం తొలగినట్లు గ్రావిమీటర్ రికార్డు చేసిందని డా॥ బాలకృష్ణనివరించారు. భారత దేశములో భూప్రకంపనధ్వనులను రికార్డు చేయు గ్రావిమీటర్ యంత్రం ఉస్మానియా యూనివర్సిటీలోనే వున్నది. దీనితోనేభూప్రకంపనమును రికార్డుచేయటం జరుగుచున్నది

ప్రజోపయోగకరమైన సర్వేసు

హైదరాబాద్, అక్టోబర్ 27

1947 వ. సం. వు. పారిశ్రామిక వివాదాలచట్టం నిమిత్తమై అసు పత్రులు, డిస్పెన్సరీల ఉద్యోగాలను 1961 నవంబరు 2 వ. తేదీలలోగాయతు మరో ఆరునెలలపాటు ప్రభుత్వం ప్రజోపయోగకరమైన సర్వేసులుగా ప్రకటించింది.

వరంగల్ లో హడ్తాళ్

వరంగల్, అక్టోబర్ 27

నిన్న నగరములోని అన్ని దుకాణములు—హోటళ్ళు, పాన్ దుకాణాలు అన్నీ సెల్సుటాక్సు అమెండుమెంటు శాసనానికి నిరసనగా మూసివేసినారు. నగరములోని వ్యాపారమంతా స్తంభించి పోయింది. అయినా ఉత్పత్తి చేసే కంపెనీలు తెరచి ఉంచబడినవి. మార్కెట్ లో మాత్రము ఏవిధమైన వ్యాపారము జరుగలేదు. (మా. వి)

ఇండియా కార్మిక ఉద్యమాలు

అమెరికాలో భారత కార్మిక నాయకుల అనుభవాలు

శాన్ డిగో (కాలిఫోర్నియా,) అక్టో 27

భారతీయ—అమెరికన్ ట్రేడ్ యూనియన్ల లక్ష్యాలు, ఆశయాలు ఇంచుమించు ఒకేమాస్తరుగా ఉన్నవని అమెరికాలో 5 నెలల పాటు పర్యటిస్తున్న ముగ్గురు భారతీయ కార్మిక నాయకులు అన్నారు.

మద్రాస్ లోని హింద్ మజ్దూర్ సభ కార్యదర్శి శ్రీ కె. ఎన్. షేనాయ్, బొంబాయిలోని పశ్చిమ రైల్వే పని వారల సంఘ కార్యదర్శి శ్రీ జగదీశ్ ఆనందజీ అజ్మీరా, బర్నాపుర్ లో ఉన్న ఆసన్ సాల్ బరన్ అండ్ స్టీల్ వర్కర్ల యూనియన్ జనరల్-సెక్రెటరీ శ్రీ కృష్ణచంద్రప్రసాద్ ఇప్పుడు అమెరికా విదేశాంగ శాఖ పనుపున అమెరికాలో పర్యటిస్తున్నారు.

తాము గ్రహించిన నూతన భావాలను భారతదేశంలో ఆచరణలో పెట్టవీలవుతుందనీ, శాన్ డిగో ప్రాంతంలోని ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ మెకానిస్టు (ఐ ఏ ఎమ్) శాలూకు స్థానిక యూనియన్లను వారు 5 రోజుల పాటు సందర్శించిన తర్వాత జరిగిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఏర్ కాఫ్టు (విమానాలు) ఎక్స్ట్రాక్స్ పరిశ్రమలను సందర్శించటంతో పాటు వారు యూనియన్ కార్యకలాపాలు వివిధ ఘట్టాలను తిలకించారు.

రెండు దక్షిణ కాలిఫోర్నియా కౌంటీలలో 17,500 మంది సభ్యులు గలిగిన ఐ. ఏ. ఎమ్. 50వ జిల్లా డైరెక్టింగ్ బిజినెస్ రిప్రజెంటేటివ్ శ్రీ జాన్ ఏ. కొలిన్స్ కి అతిథులుగా ఆ కార్మిక నాయకులు ఉన్నారు.

యూనియన్ సభ్యుల కోసం ఏర్పాటుచేసిన విద్యాకార్యక్రమాలు, కష్టనిష్ఠూరాలను సర్దుబాటు చేయటములో అవలంబించిన విధానాలు తమకెంతో నచ్చినవని ఆ బృందం నాయకుడు శ్రీ అజ్మీరా అన్నారు.

పనివారలు తాము చేరవలసిన యూనియన్ ఎన్నుకొనేటందుకు ఒక చిన్న యంత్రాలయంలో జరిపే ఎన్నికల తుది ఏర్పాట్లను నేషనల్ లేబర్ రిలేషన్స్ బోర్డు తెలుసుకొనే సమావేశానికి వారు ముగ్గురు హాజరయ్యారు.

వారు తమ సొంత యూనియన్ల లక్ష్యాలు, ఆశయాలు అమెరికాలో తాము పరిశీలించిన ట్రేడ్ యూనియన్ లు పనివారి, సర్వసాధారణముగా ఒకటిగానేఉన్నవని, అయితే పరిస్థితులలోను, వివరాలలోను తేడా ఉన్నదనీ, అంగీకరించారు. అయితే అక్కడవారు గమనించిన విధాలలో కొన్నింటిని తమ దేశంలో ఆచరణలో పెట్టగలమన్న విశ్వాసం ఉన్నదని వారుచెప్పారు.

యూనియన్ ప్రతినిధి, ఇబ్బంది కలిగిన ఉద్యోగికి తక్షణ పై అధికారికి మధ్య చర్చలతో ఈ కలాపం ప్రారంభమవుతుందనీ. పిమ్మట ఒప్పందం కుదిరేటంతవరకూ వరసగా ఫోర్మన్, సంస్థ ముఖ్యాధికారి మధ్య సంప్రదింపులు జరుగుతవనీ, అప్పటికీ, ఆ వివాదం పరిష్కారం కాకపోతే యితరుల మధ్యవర్తిత్వం వరకూ వెళుతుంది.

ఇన్స్యూరెన్సు కార్యక్రమం, విరమణ వేతనా (పెన్షన్సు) లను ఉదాహరణలుగా ఆయన పేర్కొన్నారు. ఇన్స్యూరెన్సు కార్యక్రమం విషయంలో స్థానిక స్థాయిని తొలిసారి 1952లో సంప్రదింపులు జరిపారు మొట్టమొదట ఇన్స్యూరెన్సు కయ్యే ఖర్చును కంపెనీ, ఉద్యోగి సమానముగా పంచుకునేవారు. ఇప్పుడు ప్రతి ఐ. ఏ ఎమ్. సభ్యునికీ, 5,000 డాలర్లు జీవితభీమాకయ్యే ప్రీమియాన్ని పూర్తిగా కంపెనీయే చెల్లిస్తుంది ఈ కార్యక్రమం మూలముగా వైద్య సహాయం "సుమారుగా 95 శాతం" పెరిగింది.

కార్మిక ప్రతినిధులుగా ఎన్నో కమ్యూనిటీ కార్యక్రమాలలో యూనియన్ నాయకులు పాల్గొంటూ ఉంటారు. ఉదాహరణకు, మూడు స్థానిక కమ్యూనిటీ ఆస్పత్రులు, అభివృద్ధి చేసేటందుకు ఇటీవల దేశవ్యాప్తంగా తలపెట్టిన నిధిసేకరణ ఉద్యమంలో కార్మిక ప్రతినిధులు కూడా పాల్గొన్నారని చెప్పారాయన.

పనులకు సంబంధించిన కాంట్రాక్టులనుగురించి సంప్రదింపులు జరపడమే కాకుండా యూనియన్ యితర సహాయాలుకూడా చేస్తుంటుందన్నారు.

"సభ్యుల సమస్యలనుగురించి స్టేట్ నిరుద్యోగ శాఖతో సంప్రతింపులు జరుపుతుంటాం అని శ్రీ కొలిన్స్ వారికి తెలియజేశారు.

యూనియన్ నిర్వహించే మరో కార్యక్రమం ఏమిటంటే మరణించిన సభ్యుని కుటుంబానికి కంపెనీ, ప్రభుత్వముప్రాయివేటుఇన్స్యూరెన్సుకంపెనీలనుంచి పొందవలసిన లాభాలు, ధనం పూర్తిగా ముట్టిందో, లేదో చూడటం.

రాజకీయ సమస్యలు, అభ్యర్థులను గురించి చర్చలుజరిపేనిమిత్తం యూనియన్ ఒక నిష్పాక్షిక రాజకీయసంఘమును కూడా ఏర్పాటు చేస్తుంటుందని ఆ భారతీయ కార్మికనాయకులు తెలుసుకున్నారు.

"రాజకీయ విషయాలలో యూనియన్ తనకు తోచినసిఫార్సు చేస్తుంది. మేం ముఖ్యంగా ప్రతిసభ్యునికీ తన కిష్టమొచ్చిన అభ్యర్థిని ఎన్నిక చేసేటందుకు తగిన సహాయం చేస్తుంటాము" అన్నారు శ్రీ కొలిన్స్. యిలాంటి సమావేశాలలో ఒక దానికి వారు ముగ్గురు హాజరయినారు.

సభ్యుల క్రీడలు మొదలయినవాటి పట్ల కూడా యూనియన్ శ్రద్ధ తీసుకుంటుంది. సభ్యులకు బౌలింగ్ లీగులనూ, ఎలిమెంటరీ-స్కూలులోచదివే వయస్సుగల బాలురకు జూనియర్ లీగ్ బేస్ బాల్ టీములనూ అది ఏర్పాటుచేస్తుంది.

ఉరితీత

హైద్రాబాద్, అక్టో 28

కర్నూలు జిల్లా దోర్నాచలం తాలూకా పలసల కావురస్తుడు బోయ వాంజ ఎర్రిమల అనేవ్యక్తికి, అతడు చిన్న వెంకట అనునాతని మరణానికి ఉద్దేశపూర్వకంగా కారణమైనందువల్ల కర్నూలు సెషన్స్ జడ్జి మరణశిక్ష విధించారు. తుశిక్షను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఖాయపరిచినమీదట నిందితుడిని రాజమండ్రి సెంట్రల్ జైలులో ఈనెల 17 వ తేదీన ఉరితీశారు.

రాక పోకలు

ఆర్థిక న్యాయశాఖమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి 1961 అక్టోబరు 28 వ తేదీన రాత్రి 9-25 గంటలకు జైలుదేరి కర్నూలువెళ్తారు. అక్కడి నుంచి గిద్దలూరువెళ్ళి అక్టోబరు 30 వ తేదీన ఉ॥ 5-50 గంటలకు హైదరాబాదుకు తిరిగివస్తారు.

7వ అంతర్విశ్వ విద్యాలయ యువజనోత్సవం

డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి ప్రసంగం

న్యూఢిల్లీ, అక్టోబరు 27

కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి ఈ మధ్య ఇక్కడ 7వ అంతర్విశ్వవిద్యాలయ యువజనోత్సవాన్ని ప్రారంభిస్తూ ఇలా ప్రసంగించారు.

దేశంలోని యువతకు ఆదర్శ ప్రాయుడైన, మన అందరి ఆరాధనీయుడైన ప్రధానమంత్రి ఈ ఉత్సవాన్ని ప్రారంభించడం మనకెంతో గౌరవావహం.

మైసూరులో క్రితంసారి ఉత్సవం సందర్భంలో సంభవించిన దురదృష్ట సంఘటనల కారణముగా నిరుడు ఈ ఉత్సవాన్ని నిర్వహించలేదు. కాని దరిమిలాను ఈ విషయాన్ని పునరాలోచించి, కొద్ది మంది దుష్ప్రవర్తన కారణముగా విద్యార్థి లోకానికంతటికీ నష్టం కల్గించడం మంచిదికాదనే ఉద్దేశ్యంతో ఈ ఉత్సవాలను మళ్ళీ కొనసాగించాలని నిశ్చయించడం జరిగింది. విద్యార్థులు అల్లరులుచేసిన ప్రతిసారీ మళ్ళీ ఇకపై ఇలాంటివి జరగవని ఆశపడుతూ వచ్చాను. కాని ఇటీవల అలిగఢ్ లోను ఇతరత్రాను జరిగిన దుర్ఘటనలు నా ఈ విశ్వాసాన్ని తుడముట్టించాయి. బుద్ధ, మహాత్మా గాంధీల జన్మభూమిలో మనం కూడా పుట్టామని గర్విస్తూఉంటాము. కాని అడపాదడపా మనం అనవసరంగా క్రుద్ధులమైపోయి, రౌద్రం ప్రదర్శిస్తూ ఉంటాము. ప్రపంచంలో ఇతర రాష్ట్రాల విద్యార్థులు విప్లవాలను సడిపిస్తూ ఉంటారు. కాని మనదేశంలో ఇంచుమించు నిర్హేతుకంగానే మనం అందోళనలు లేవదీస్తూ ఉంటాము.

ఈ ఆనంద సమయంలో నిరాశను రేకెత్తించడం నాకు ఇష్టంలేదు విశ్వవిద్యాలయాలనుంచి ఉత్తీర్ణులయే యువతీయువకులు అనేక రంగాలలో గొప్ప నాయకత్వ లక్షణాలను సామర్థ్యాన్ని ప్రదర్శిస్తూ వచ్చిన మాట నిజం. వారి లోపాలను కొన్నిటిని ఇప్పుడు ఎత్తిచూపానంటే, నవభారత నిర్మాణంలో, క్రమశిక్షణ బాధ్యతతో ప్రవర్తిస్తే వారు ఎంత మహత్తరంగా తోడ్పడగలరో తెలియచెప్పడమే నా ఉద్దేశం, మన విరోధులతో కూడా సమంజసంగా గౌరవంగా ప్రవర్తించాలని మహాత్మాగాంధి బోధించారు. స్వదేశీయులతో వ్యవహరించేటప్పుడు ఈ లక్షణాలను మరింతగా ప్రదర్శించడం అవసరం. వస్తు సంపద ఎంత ఉన్నా, శీల సంపద లేకపోతే మనం దరిద్రులమే అవుతాం. ప్రధానమంత్రి అధ్యక్షతన జరిగిన జాతీయ సమైక్యతా సాధన సమావేశం, రాజకీయ ప్రజలకు ప్రవర్తనా నియమావళిని రూపొందించే విషయం చర్చించింది. విద్యార్థులు కూడా ఇలాంటి ప్రవర్తన నియమావళిని రూపొందించు కోవడం వాంఛనీయం కాదా? ఇలాచేస్తే మన విద్యాసంస్థల ప్రమాణం అభివృద్ధి అవుతుంది. సమాజంయొక్క సభ్యత పెరగితే మన విద్యార్థులు దోహదం చేసినవారు అవుతారు. మన యువకులు దీక్షతో బాధ్యతతో ప్రవర్తించడం నేర్చుకోవాలి. యువతలో నవచైతన్యం ఉద్దీప్తం అయితేనే గాని ఇలాంటి క్రమశిక్షణ దేశభక్తి వారికిఅలవడవు. ప్రవర్తనా ప్రమాణాలను పెంపొందించి, జడిమను, కుట్రలను, దుర్నయాలను వైదొలగించగల నూతనోత్తేజాన్ని ఈ యువజనోత్సవం సృష్టించగలదని విశ్వసిస్తున్నాను.

స్వాతంత్ర్యం రావడంతో మన సమాజంలో అనేక మార్పులు వచ్చాయి. పాతకాలపు అధికార, మత, రాజకీయ బంధనాలు తొలగిపోయినా, విచ్ఛేదక శక్తులను అరికట్టి సమాజాన్ని ముందుకు నడిపించుకుపోగల కొత్త అభ్యాసాలు, నిగ్రహాలు మనం ఇంకా అలవర్చుకోలేదు, పాతకాలపు భావాలు ఛాయగా మనను ఇంకా వెన్నాడుతూనే ఉన్నాయి మన యువకులు కూడా వీటికి లోనైపోతున్నారు.

మనదేశం చరిత్రార్థం కావాలంటే, భూతాలపలె వేధిస్తున్న ఈ పాతకాలపు భావాలతో మన యువకులు నిరంతరాయంగా పోరుసలపాలి.

7వ అంతర్విశ్వవిద్యాలయ యువజనోత్సవాన్ని ప్రారంభించవలసిందిగా ప్రధాన మంత్రిని ఇక కోరుతున్నాను.

సంగీతసభ

హైద్రాబాదు, అక్టో 26

"భారతదేశంలోని వివిధ ప్రాంతాల ప్రముఖ సంగీత విద్వాంసుల సాంస్కృతిక మార్పిడి" పథకం అనుసరించి ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీవారు కలకత్తానివాసినియైన శ్రీమతి మాలా భికన్నవ్, హిందుస్థానీ గాత్ర సంగీత కార్యక్రమాన్ని, హైద్రాబాదు రాంకోటిలోని సరోజినీదేవి హాలులో 1961 నవంబర్ 1వ తేదీన రాత్రి 9-15 గంటలకు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ప్రవేశ టికెట్ వెల రు. 3, రు. 2, రు. 1, ఉంటుంది.

12 వ శతాబ్దపు దేవాలయానికి స్థాన చలనం

భోపాల్, అక్టో 28

మండ్సౌర్ జిల్లాలోని మోడి అనే గ్రామానికి సమీపంగా ఉండేస్థలంలో ఉండే 12వ శతాబ్దపు గ్రామ దేవాలయం అక్కడ సమీపంగాఉండే మరో ప్రదేశానికి తీసికొనిపోయి స్థాపించే ప్రయత్నం ఉన్నది. చంబల్ నదివరదలకు గురియై పాడయిపోయే గతి ఈ శివుని దేవాలయానికున్నది. దీనిని జాగ్రత్తగా రాయి తరవాత రాయి పడగొట్టి, వీటన్నిటిని కలిపి చంబల్ ఆనకట్ట దగ్గర తిరిగి దేవాలయాన్ని నిర్మిస్తారు. రాష్ట్ర పురాతనవస్తు పరిశోధక శాఖవారి యాజమాన్యం క్రింద యీపని సాగుతున్నది. మొదటిసారిగా, దేవాలయాన్ని మరోచోట స్థాపించడం నాగార్జున కొండలో జరిగింది. యిది రెండవసారి. యీ దేవాలయాన్ని పడగొట్టేందుకు 22 రోజులు పట్టింది.

(సెఫెన్)

అంతర్జాతీయ చలన చిత్రోత్సవం

న్యూఢిల్లీ, అక్టో 27

ఉపరాష్ట్రపతి డాక్టరు ఎస్. రాధాకృష్ణన్ ప్రారంభించిన అంతర్జాతీయ చలన చిత్రోత్సవానికి హాజరయ్యే నిమిత్తం విదేశాల నుంచి ఇంతవరకు 18గురుప్రతినిధులు న్యూఢిల్లీవచ్చారు ఈ ప్రతినిధులు రుమేనియా, హాంగ్ కాంగ్, జపాను, రష్యా, వీట్నాం, అర్జెంటైనా దేశాల నుంచి వచ్చారు. భారత ప్రతినిధులలో ఇద్దరు- శ్రీ పృథ్వీరాజ్ కపూర్, శ్రీ అశోక్ కుమార్-కూడాఇప్పుడు న్యూఢిల్లీలో వున్నారు.

మిత్రసమాఖ్య కథానికలపోటీ

విజయవాడ, అక్టో 27

యువ రచయితలను ప్రోత్సహించి వారిచే ఉత్తమ కథలు రచించుటకు చేయూతనిచ్చే వుద్దేశ్యముతో ఇక్కడ "మిత్రా సమాఖ్య" అనే పేరుతో పదిమంది సభ్యులతోకూడిన కళాకారులు సమావేశమయి కథానికల పోటీకి ఈ క్రింది నిర్ణయాలు చేశారు, సమాఖ్యకు కార్యదర్శిగా శ్రీ కె. దుర్గారావు ఎన్నుకోబడ్డారు.

సాంఘికమైన తెలుగు కథానికలు పది అరటావు పేజీలకు మించకుండా ఎనిమిది పేజీలకు తక్కువ కాకుండా ప్రతికథకు ఒక రూపాయి ప్రవేశ రుసుంతో పంపవలెను. ఒక రచయిత ఎన్నికథానికలైనను పంపవచ్చును. యీ పోటీలో అత్యుత్తమకథానికకు రు. 50/- ద్వితీయకథానికకు రు. 30/ తృతీయకథానికకు రు. 20/-లు నగదు రూపములో బహుమతులు పంచిపెట్టబడుతాయి. యివిగాక యింకా ఇరవై మంది రచయితలకు రు. 5/- చొప్పున మెరిట్ బహుమతులు కూడా ఉంటాయట. బహుమతి పొందిన కథానికలు ముద్రించి విక్రయించుకొనుటకు సర్వహక్కులు సమాఖ్యకు ఉంటాయి.

రచనలు చేరు ఆఖరుతేదీ నవంబరు 30, డిశంబరు 6 వ తేదీన ఫలితములు తెలియజేయబడుతాయి. రచనలు శ్రీ కె, దుర్గారావు, సూర్యారావు పేట, విజయవాడ 2 అడ్రసుకు పంపాలి.

మహిళలకు 15 శాతం కాంగ్రెసు టిక్కెట్లు

ఇవ్వాలని కేంద్ర కాంగ్రెస్ ఎన్నికల కమిటీకి అభ్యర్థన

హైద్రాబాదు, అక్టో 27

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు మహిళా సభ్యురాండ్రు నేడు సమావేశమై రాష్ట్ర శాసనసభ మూడు పండల పానాలలో కనీసం 15 శాతానికైనా పోటీచేయడానికి మహిళలకు కాంగ్రెసు టిక్కెట్ ఇవ్వవలసినదిగా కేంద్ర కాంగ్రెసు ఎన్నికల కమిటీని అభ్యర్థించారు.

ఇప్పుడు ప్రదేశ్ ఎన్నికల కమిటీ 5 శాతం స్థానాలకే మహిళలను రికమందు చేసిందని ఇది ఎ. ఐ. సి. సి. ఆదేశానికి విరుద్ధమని పేర్కొనబడినది. ఈ సమావేశానికి శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ అధ్యక్షత వహించింది.

లక్నో విద్యార్థులపై లాఠీచార్జి

లక్నో, అక్టో 27

నిషేధపుటుత్తర్వును ఉల్లంఘించి నేటి మధ్యాహ్నం లక్నో విశ్వవిద్యాలయ విద్యార్థులు 500మందిఊరేగింపు తీయగాపోలీసులు లాఠీచార్జిజరిపారు. పోలీస్ లు ప్రకాశ్ నారాయణ అవాస్తేనుఅరెస్టు చేశారు. ఈ లాఠీచార్జిలో ఇద్దరు విద్యార్థులు గాయపడినారు. ఇద్దరు పోలీసులకు గూడా దెబ్బలు తగిలాయి.

ఫూల్ పేటలో సారా భట్టీలపై దండయాత్రి

హైద్రాబాద్, అక్టో 27

నేడు ఫూల్ పేట ప్రాంతంలో ఎక్సైజు అధికార్లు మరియు నగర పోలీసుబృందం జరిపిన ధాడిఫలితంగా మోటార్ ట్యూబుల్లోనింపిరవాణాకు సిద్ధంగా ఉంచబడిన 750 లీటర్ లకాపు సారా 94 వేల లీటర్ ల బెల్లం ఊట పట్టుకొనబడింది. ఆడగుగు వ్యక్తులు పోలీస్ కస్టడీలోనికి తీసుకోబడినారు. 120 సారా నిలువచేసే పీపాలు 50 మోటార్ ట్యూబులు పట్టుకోబడినవి. 500 మట్టిపాత్రలుధ్వంసంచేయబడినవి.

ఎక్సైజు శాఖ నాలుగు లారీల నిండ సారా తయారు చేయడానికి వాడబడే 45 గ్యాలన్ డ్రమ్ములు రబ్బర్ మరియు మెటల్ ట్యూబులు రాగిపాత్రలు ఇతర సామగ్రిని పట్టుకున్నారు. 15 సారా బట్టీలు ఈ దాడిలో దొరికాయి. సారా తయారు చేసే ఇండ్లలో పోలీసు వారురాగానే సోదాచేయడానికి వీలులేకుండా ఎలక్ట్రిక్ ఫ్యూజ్ వైర్ ఎగరగొట్టబడింది.

మాస్టర్ తారాసింగ్ ఢిల్లీధాక

రెండు,మూడు రోజుల మకాం

అమృత్ సర్, అక్టో 27

అకాలీనాయకుడు మాస్టర్ తారాసింగ్ రేపు ఢిల్లీకి వస్తున్నాడు. వచ్చే జనరల్ ఎన్నికలలో ఇతర రాజకీయ పక్షాలతో అకాలీదళ్ పొత్తు ఏర్పాటు చేసుకొనే అవకాశాల పరిశీలిస్తారు. తారాసింగ్ ఢిల్లీలో ఇతర రాజకీయ పక్షాల నాయకులతో కలసిన మీదట పత్రికా ప్రతినిధుల కలుస్తారు. ఇప్పట్లో ప్రధాని నెహ్రూను కలిసే అవకాశమున్నదని భావించడానికి అవకాశాలు లేవు. ఢిల్లీలో తారాసింగ్ రెండు,మూడురోజులే ఉంటాడు

అఖిలభారత వెనుకబడ్డ తరగతుల సమాఖ్య అసంతృప్తి

హైద్రాబాదు, అక్టో 27

అఖిలభారత వెనుకబడ్డ తరగతుల సంస్థలసమాఖ్యఉపాధ్యక్షులు శ్రీ ఎస్. నాగప్ప(మాజీ ఎం. పీ.) అధ్యక్షతన యిక్కడ తాజ్ మహల్ హోటల్ లో మొన్న జరిగినసమాఖ్య అత్యవసర సమావేశంలోరాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల సంఘం వచ్చేఎన్నికలసందర్భంలో అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి పోటీచేయు పార్టీ అభ్యర్థులను ఎంపిక చేయటలో తీసుకొన్న నిర్ణయాలపట్ల తమఅసంతృప్తిని, ఆశాభంగాన్ని ప్రకటిస్తూ ఒక తీర్మానం చేయడినది.

భారతదేశంలో ప్రాథమిక విద్యాభివృద్ధి

30, 31 తేదీలలో అఖిలభారత సమితి సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 27

తృతీయ ప్రణాళికా కాలంలో ప్రాథమిక విద్యాభివృద్ధికి తీసుకోదగు వివిధచర్యలను పరిశీలించడానికిగాను అఖిలభారత ప్రాథమిక విద్యాసమితి పంచమసమావేశం యిక్కడ విజ్ఞాన భవన్ లో యీనెల 30, 31 తేదీలలో జరుగుతుంది.

ప్రాథమికోపాధ్యాయుల శిక్షణ ప్రమాణాలను పెంపొందించడం, పోషాహార పథకాలకు యితోధికంగా గ్రాంటులివ్వడం, బాలికా విద్యావ్యాప్తికి ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించడం, పాఠశాలా విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం కలిగించడం, ప్రాథమిక పాఠశాలలలో హిందీ బోధనకు సౌకర్యాలు కల్పించడం— యీ మొదలైన విషయాలు కూడా యీ సమావేశంలో పరిశీలించబడతాయి.

సనత్ నగర్ లో మందుల కర్మాగారం

హైద్రాబాద్, అక్టోబర్ 27

సనత్ నగర్ లో సింథటిక్ డ్రగ్ ఫ్యాక్టరీ స్థాపనవ్యవహారాల పరిశీలించేందుకు ఢిల్లీనుండి నవంబర్ 3 న 8 మంది రష్యన్ నిపుణులు హైద్రాబాద్ వస్తున్నారు. ఈ ఫ్యాక్టరీ రు. 15 కోట్లతో ఏర్పరచబడుతుంది. రష్యన్ నిపుణులు ఇక్కడ రెండురోజులుంటారు. ఈ ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ కె. వి. శ్రీనివాసన్ తోను ఇతర అధికారులతోను సంప్రదించి వివరాల రూపొందిస్తారు. 1964 లో ఈఫ్యాక్టరీలో ఔషధాల ఉత్పత్తి ప్రారంభమవుతుంది. వెయ్యి ఎకరాల స్థలంలో ఇది ఏర్పరచబడుతున్నది.

హ్రాజు

థియాటికిసు సమీపంలోని 2037 నెంబరు యిల్లు పూర్తిగా 82-81 29-10-61 వ తేదీ ఉ॥ 10-00గం॥ లకు నాంపల్లి-పబ్లిక్ గార్డెన్ రోడ్డులోని క్వాలిటీ ఆక్షన్ హాలువద్ద వేలం వేయబడును.

నేటిరాత్రి నేటిరాత్రి

రసవత్తర సన్నివేశాలతోను మృదుమధురమైన సంగీతంతో నిండివున్నదని ప్రతివారు పొగడుచున్నారు.

నూతన్ ఫిలిమ్స్ సమర్పించు:

ప్యాసెంజర్

(వయోజనులకు మాత్రమే)

తా: మధుబాల, ప్రదీప్ కుమార్, కె. ఎన్. సింగ్, నజీర్ హుసేన్, పాలెన్.

దర్శకత్వం: ప్రమోద్ చక్రవర్తి. సంగీతము: కళ్యాణ్ జీ-ఆనంద్ జీ.

నగరములో కెల్లా ఉన్నత స్థాయి థియేటర్

జమ్ఖుద్- (పూర్తి ఏర్ కండిషన్డ్) హైద్రాబాద్. ఫోన్: 85458

నేడు, రేపు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30 గం॥

సోమవారమునుండి 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

మరియు మనోహర్- సికింద్రాబాద్. ఫోన్: 72858

నేడు, రేపు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

సోమవారమునుండి 2 ఆటలు: 6-30 మరియు 9-30 గం॥

మరియు లక్ష్మీ— పరంగల్.

— వాణి ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

Editeed Printed and Publishdby N Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd the Golkonda Printing Press Hyderabad A. P

ఆర్ సి నెం. 4064/60/బి 1/బి 6 తేది: 22-10-61

జిల్లా పరిషత్తు కార్యాలయము, వరంగల్

ప్రకటన

వరంగల్ జిల్లాలో పంచాయతీ సమితుల క్రింద యీ దిగువ పేర్కొనబడిన ఉద్యోగాల నిమిత్తం ముల్కీ సర్టిఫికెట్లుగల తెలంగాణ జిల్లాల అభ్యర్థులనుండి 15-11-61 లోగా దరఖాస్తులు కోరబడుతున్నవి. అర్హతగల అభ్యర్థులు పిలువబడినప్పుడు సొంత ఖర్చులపై వరంగల్ లోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా సెలెక్షన్ కమిటిముందు ఇంటర్వ్యూకు హాజరుకావలెను.

నెం.	ఉద్యోగం పేరు	వేతనం	కావలసిన అభ్యర్థుల సంఖ్య	1-7-61 కి వయస్సు కనీసం	గరిష్ఠం	కావలసిన అర్హతలు
1	గ్రామ సేవికలు	60-8-92 -4-120	18	18	35	యూనివర్సిటీ కోర్సులు చదువడానికి అర్హతతో హెచ్. ఎస్. సి. లేదా దానికి సరిపడిన పరీక్ష ప్యాసై ఉండాలి లేదా సాధారణ నిబంధనల షెడ్యూలులో పేర్కొనబడిన కనీసార్హత కలిగిఉండాలి. ఈ అర్హతల వారెవరూ లభించకపోతే మూడో ఫారం ప్యాసై చేతి వృత్తులలో శిక్షణ పొంది ఉన్నవారైతే ఆలోచించబడగలరు.
2	జీపు డ్రయివర్లు	41-2-65	3	18	30	సరైన డ్రయివింగ్ లైసెన్స్ అవసరం.

ఎంపికైన అభ్యర్థులు తాము పంపబడిన సమయాల్లో శిక్షణను గ్రామ సేవికల శిక్షణ కేంద్రాల్లో పొందవలసి ఉంటుంది. ట్రేనింగ్ సమయంలో వారికి నెలకు రు. 65/- స్టయిపెండు ఇస్తారు.

సాదా తెల్లకాగితంపై అభ్యర్థిని స్వదస్తూరితో యీ దిగువ వివరాలన్నీ అందజేస్తూ దరఖాస్తులు పంపాలి.

".....ఉద్యోగానికి దరఖాస్తు"

(1) అభ్యర్థిని పూర్తి పేరు (విడి అక్షరాల్లో